బుధవారం 26 జూన్ 2024

https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



## సకాలంలో విత్తనాలు సరఫరా చేయండి

అధికారులతో వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు

4



మళ్లీ జన్మంటూవుంటే..
**కుప్పంలోనే పుడతా**

- పూర్తి కథనం 2లో..

# ప్రజాకాంక్ష నెరవేరుస్తా

## ఇక ప్రగతి బాట.. సంక్షేమానికి పెద్దపీట

- కూటమి ముందున్న సవాళ్లు అధిగమిస్తాం
- వైసీపీ పాలనా వైఫల్యాలపై త్వరలో శ్వేతపత్రాలు
- రైతు పాసు పుస్తకాలపై రాజముద్ర వేస్తాం
- కుప్పం బహిరంగ సభలో సీఎం చంద్రబాబు వెల్లడి
- హంద్రీనీవా ప్రాజెక్టు స్థితిని పరిశీలించిన సీఎం
- రాజధానికి రూ.4.5 కోట్ల డ్వాక్రా విరాళాలు

2

## పొలిటికల్ పెన్‌కౌంటర్



వైసీపీకి ప్రతిపక్ష హోదా ఇవ్వాలంటూ స్పీకర్‌కి జగన్ లేఖ రాశారు. 'ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారం సందర్భంగా.. మంత్రుల తర్వాత నాతో ప్రమాణం చేయించడం సంప్రదాయాలకు విరుద్ధం. విపక్షంలో ఎవరికి ఎక్కువ సీట్లు ఉంటే వారికే ప్రధాన ప్రతిపక్ష హోదా ఇవ్వాలని చట్టంలో ఉంది' అంటూ లేఖలో పేర్కొన్నారు.

అడుక్కుంటె వస్తుందా
విపక్షనేత హోదా!?
అధికారపు పీఠంపై..
ఆశ చావ లేదా!!

అనుకుంటే అవుతుందా
ఫ్యానుపార్టీ విపక్షం!?
కాళ్లమీద పడినగాని
కరుణించదు ప్రజా'పక్షం!!

చారిత్రక మర్యాదను
చెరిపిన ఓ నియంతా?
సభాపతికి లేఖరాసి
నిలదీతకు నువ్వెంత!!

గద్దెమీది-కెక్కించగ
చెలరేగెను తుపానులా!
గద్దెనుంచి తోసెయగ..
మారె జగను బపూనులా!!

-మహాదేవ

## ఆరు నెలల్లో స్వర్ణకార కార్పొరేషన్

- మంత్రి నారా లోకేష్ హామీ
- "ప్రజాదర్బార్"కు పెద్దఎత్తున తరలివచ్చిన ప్రజలు

- వివరాలు 3 లో..



## ఏపీ టెట్ ఫలితాలు విడుదల

త్వరలో మరో టెట్ నిర్వహిస్తామన్న మంత్రి లోకేష్

- పూర్తి కథనం 4లో..

## దేశం మెచ్చేలా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పంచాయతీరాజ్‌కు సొబగులు

- విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చేలా పని చేస్తా
- గత ప్రభుత్వంలో నాశనమైన వ్యవస్థలను గాడిలో పెట్టేలా కలిసికట్టుగా పనిచేద్దాం
- ఉద్యోగులను చిన్నచూపు చూడను..
- సమస్యలను సాధ్యమైనంత వేగంగా పరిష్కరిస్తా
- ఆమోదయోగ్యమైన పరిష్కారాలూ సూచించండి
- పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఉద్యోగ సంఘాల నాయకులు, ఉద్యోగులతో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సమావేశం

5



## అడ్డగోలు నిర్మాణాలను చట్టం చూస్తూ ఊరుకోదు

- 26 జిల్లాల్లో వైసీపీ కార్యాలయాల కోసం 2 ఎకరాల చొప్పున అక్రమంగా స్థలాల కేటాయింపు
- అధికారంలో ఉంటే మీ ఇష్టం వచ్చినట్లు కట్టుకుంటారా? రాష్ట్రం మీ సొంత జాగీరా?
- ప్రజా వేదికను కూల్చిన మీకు ఈ కూల్చివేతలను అడిగే హక్కు లేదు
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల

8

## టీడీపీకి మాత్రమే పింఛన్లపై పేటెంట్

- మాజీ మంత్రి జవహర్

- ఇచ్చిన హామీల అమలు చేస్తున్న చంద్రబాబుపై ప్రశంసలు
- రాష్ట్రంలో సంబరాలు మొదలయ్యాయి
- పెంఛన్‌దారులను మోసం చేసిన జగన్‌రెడ్డి
- హామీల అమలుపై జగన్‌రెడ్డి చర్చకు సిద్ధమా?
- అన్నప్రాసన రోజే ఆవకాయ పెట్టమనేలా వైసీపీ నేతల తీరు

8

చైతన్యరథం





# ప్రజాకాంక్ష నెరవేరుస్తా

- సంక్షేమానికి పెద్దపీట.. అభివృద్ధి పరుగులు
- కూటమి ముందున్న సవాళ్లు అధిగమిస్తాం
- వైసీపీ పాలనా వైఫల్యాలపై త్వరలో శ్వేతపత్రాలు
- రైతు పాసు పుస్తకాలపై రాజముద్ర వేస్తాం
- కుప్పం బహిరంగ సభలో సీఎం చంద్రబాబు వెల్లడి
- హంద్రీనీవా ప్రాజెక్టు స్థితిని పరిశీలించిన సీఎం
- రాజధానికి రూ.4.5 కోట్ల డ్వాక్రా విరాళాలు

కుప్పం (చైతన్యరథం): రానున్న ఐదేళ్లలో రాష్ట్రంలో సంక్షేమానికి పెద్దపీట వేసి, అభివృద్ధిని పరుగులు పెట్టిస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్పష్టం చేశారు. నాటి వైసీపీ ప్రభుత్వం రూ.10 ఇచ్చి ప్రజల నుంచి రూ.100 దోచిందని, తమ ప్రభుత్వం రూ.15 ఇచ్చి రూ.100 సంపాదించే మార్గం చూపుతుందన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు పెంచేలా, పేదరికంలేని సమాజం సాధించేలా పాలన సాగిస్తామన్నారు. సొంత నియోజకవర్గమైన కుప్పంలో రెండు రోజుల పర్యటనలో భాగంగా మొదటి రోజు మంగళవారం శాంతిపురం మండలం చిన్నారిదొడ్డి వద్ద హంద్రీనీవా సుజల స్రవంతి కుప్పం బ్రాంచ్ కెనాల్‌ను పరిశీలించారు. అనంతరం కుప్పంలోని ఎన్టీఆర్ విగ్రహంవద్ద బహిరంగ సభలో మాట్లాడారు.

మొన్నటి ఎన్నికల్లో చదువుకున్న అభ్యర్థులకు ఎమ్మెల్యేలుగా అవకాశమిచ్చాం. కేబినెట్‌లో 17మంది కొత్తవారికి అవకాశమిచ్చాం. ఏడుగురు మొదటిసారి గెలిచి మొదటిసారి మంత్రులయ్యారు. యువతకు టీడీపీ ప్రాధాన్యమిస్తుంది. బలహీన వర్గాలకు ప్రాధాన్యత ఇస్తుంది. సామాజిక న్యాయానికి పెద్దపీట వేశాం. కుప్పంలో నాకు సామాజికవర్గం లేదు. వెనకబడిన వర్గాలే నా సామాజిక వర్గం. ఎనిమిది మంది బీసీలకు మంత్రి పదవులిచ్చాం. నాలుగోసారి సీఎంగా ప్రమాణ స్వీకారం చేశాను. మొదటి పర్యటనలో భాగంగా పోలవరం ప్రాజెక్టును సందర్శించాను. రెండో పర్యటన రాష్ట్ర భవిష్యత్తు అయిన అమరావతిలో పర్యటించాను. తర్వాత అసెంబ్లీ, కేబినెట్ సమావేశాలు పెట్టుకున్నాం. నా ప్రత్యక్ష దేవుళ్లయిన కుప్పం ప్రజలను కలవడానికి వచ్చాను. ప్రజా క్షేత్రానికి వెళ్లేందుకు ఇక్కడి నుండే శ్రీకారం చుట్టాను. కుప్పం ప్రజలకు రుణపడి ఉన్నా. ఐదేళ్లలో మీ రుణం తీర్చుకుంటా. భగవంతుడు నాకు ఇచ్చిన శక్తినంతా ఉపయోగించి కుప్పంను అన్ని విధాలా అగ్రస్థానంలో ఉంచుతా. పేదరికంలేని సమాజం నా లక్ష్యం. 1989లో మొదటిసారి కుప్పం నుండి ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచాను. అప్పటినుండి ఎనిమిదిసార్లు వరుసగా గెలిచాను' అని సీఎం చంద్రబాబు అన్నారు.

## ఐదేళ్ల వైసీపీ పాలన ఓ పీడకల

'2019 నుండి 2024 వరకు ఒక పీడకల. ఐదేళ్లు అరాచకం సృష్టించారు. దౌర్జన్యాలు చేశారు. నా జోలికే వచ్చారు. అన్న క్యాంటీన్ పెట్టి అన్నం పెట్టాలనుకుంటే వైసీపీ నేతలు దౌర్జన్యం చేశారు. కుప్పంలో గ్రానైట్ మొత్తం తినేసి కేజీఎఫ్ తలపించేలా దోపిడీ చేశారు. నేను కుప్పం వస్తున్నానంటే జీవో-1 ద్వారా మన వాళ్లపై దాడులు చేసి కేసులు పెట్టారు. 30మందిని జైల్లో పెట్టారు. ఇది నేను మర్చిపోతానా? నాకు ఎవరిపైనా కోపం లేదు. కుప్పం ప్రజలపై ప్రేమ మాత్రమే ఉంది. ఎన్టీఆర్ విగ్రహం సాక్షిగా చెప్తున్నా, కుప్పంలో రౌడీయిజం చేస్తే అదే చివరి రోజు. రౌడీయిజం, గంజాయి కుప్పంలో ఉండటానికి వీలులేదు. కుప్పం మున్సిపాలిటీలో పన్నులు పెంచారు తప్ప అభివృద్ధి లేదు. మోడల్ మున్సిపాలిటీగా కుప్పంను మార్చుతాం. ఔటర్ రింగ్ రోడ్ వేస్తా. నాలుగు మండల కేంద్రాలను అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతాం' అని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు.

## కుప్పంలో ప్రతి ఎకరాకు నీళ్లందిస్తాం

రూ.2లకే 20 లీటర్ల నీళ్లిస్తే దాన్ని కూడా నాశనం చేశారు. కుళాయి ద్వారా ప్రతి ఇంటికి నీళ్లందిస్తా. హంద్రీనీవా కాలువను ఎన్టీఆర్ ప్రారంభించారు. నేను వి.కోట వరకు నీళ్లుతెచ్చాను. ఐదేళ్లలో వైసీపీ హయాంలో 5 కి.మీ మేర కూడా నీళ్ల తీసుకురాలేదు. సినీ సెట్టింగులు పెట్టి ట్యాంకర్లలో నీళ్లు తెచ్చి కాల్వలో పోశారు. వైసీపీకి ఏమాత్రం రైతులపై ప్రేమ లేదు. అన్ని సాగునీటి ప్రాజెక్టులు నిర్వీర్యం అయ్యాయి. త్వరలోనే సాగునీటి ప్రాజెక్టుల దుస్థితిపై శ్వేతపత్రం విడుదల చేస్తాను. హంద్రీనీవా ద్వారా అన్ని చెరువులు నింపి కుప్పంలో కరవన్నది లేకుండా చేస్తాం. యామిగానిపల్లె, మన మదనపల్లెలో రెండు చెరువులు నిర్మించి టీఎంసీ మేర నీటిని నింపుతాం. చెక్ డ్యాములు నిర్మించి నీళ్లు నిల్వ చేస్తాం. అవసరమైతే లిఫ్టులు పెట్టి పొలాలకు నీళ్లిస్తాం. సాగునీళ్లిస్తే ఇక్కడి రైతులు బంగారం పండిస్తారు. వాణిజ్య పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తాం. నాడు నేను ఆవులు పట్టిస్తే ఎగతాళి చేశారు. కానీ ఇప్పుడు అవే జీవనాధారం అయ్యాయి. పాల ఉత్పత్తిని పెంచుతాం. గొర్రెల పెంపకాన్ని ప్రోత్సహిస్తాం. పేదరిక నిర్మూలన నా జీవిత ఆశయం. పేదరికంలేని కుటుంబం రావాలి. కుప్పం ఏరియా డెవలెప్మెంట్ అథారిటీ మళ్లీ ఏర్పాటు చేస్తాను. మల్లనూరు, రాళ్లమడుగూరును మండలాలుగా చేస్తున్నాం' అని సీఎం చంద్రబాబు అన్నారు.

## 7 అంశాలపై త్వరలో శ్వేత పత్రాలు

యువతకు ఉద్యోగాలిచ్చే బాధ్యత నాది. కుప్పంకు టెక్స్ టైల్, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్, వివిధ రకాల పరిశ్రమలు వస్తే ఉద్యోగాలు వస్తాయి. ద్రవిడ యూనివర్సిటీపై దృష్టి పెట్టి ప్రక్షాళన చేస్తా. యూనివర్సిటీ సిబ్బందికి జీతాలు విడుదల చేయిస్తా. ఎడ్యుకేషన్ హబ్‌గా కుప్పంను మార్చుతాం. మనం కట్టిన కమ్యూనిటీ భవనాలను గత ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసింది. వాటినీ పూర్తి చేస్తాం. తిరుపతి గంగమ్మ, నల్లప్పకొండ గేటురాయిస్వామి ఆలయం, కోదండ రామాలయం, ధర్మరాజుల ఆలయాలను అభివృద్ధి చేస్తాం. గంజాయి సరఫరాపై ఉక్కుపాదం మోపుతాం. వైసీపీ ఐదేళ్లపాటు చేసిన తప్పులు, అరాచకాలతో నేను మోయలేనన్ని సమస్యలు తెచ్చి పెట్టారు. అప్పులు విపరీతంగా చేశారు. అయినా కష్టాలున్నాయని పారిపోయేవాణ్ని కాదు. ఎక్కడెక్కడ అప్పులు తెచ్చారో అంతుబట్టటం లేదు. త్వరలో 7 అంశాలపై శ్వేతపత్రాలు విడుదల చేయబోతున్నాం' అని సీఎం చంద్రబాబు అన్నారు.

## పాసు పుస్తకాలపై రాజముద్ర వేస్తాం

'16,347 పోస్టుల భర్తీకి ఇచ్చిన మాట ప్రకారం సంతకం చేశాం. కేబినెట్‌లో ఆమోదం తెలిపాం. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తెచ్చి పట్టాదారు పుస్తకాలపై బొమ్మలు ముద్రించుకున్నారు. టైటిల్ రిజిస్ట్రేటర్‌ను పెట్టుకుని భూములు దోచుకోవాలని చూశారు. అందుకే నల్ల చట్టాన్ని రద్దు చేసేందుకు కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నాం. పాసుపుస్తకాలపై జగన్ ఫొటో తొలగించి.. రాజముద్ర వేసి పుస్తకాలు రైతులకు అందిస్తాం. పెన్షన్‌ను కూడా రూ.4 వేలకు పెంచాం. మూడు నెలల బకాయి కలిపి జూలైలో రూ.7 వేలు ఇవ్వబోతున్నాం. అన్న క్యాంటీన్లు కూడా 183 ప్రారంభించబోతున్నాం. వాటిని కూడా పెంచుకుంటూ పోతాం. స్కిల్ గణన కూడా చేపట్టి ఎవరికి ఎలాంటి ఉద్యోగాలు ఇవ్వాలో చేస్తాం. సమైక్యరాష్ట్రంలో ఏర్పాటు చేసిన డ్వాక్రా సంఘాలు బలంగా తయారయ్యాయి. పసుపు కుంకుమ కింద ప్రతి డ్వాక్రా మహిళకు గతంలో రూ.10 వేలు అందించాం. వడ్డీలేని రుణాలు అందించాం. డ్వాక్రా సంఘాల మహిళలను లక్షాధికారులను చేస్తాం. డ్వాక్రా సంఘాలకు పూర్వ వైభవం తీసుకొస్తాం. సూపర్-6 కూడా అమలు చేస్తాం' అన్నారు.

## రాజధాని నిర్మాణానికి విరాళాలు

అమరావతి రాజధానికి పలువురు విరాళాలు అందించారు. కుప్పం పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబుకు విరాళాలకు సంబంధించిన చెక్కులను అందించారు. చిత్తూరు జిల్లా డ్వాక్రా సంఘాల తరఫున రూ.4.5 కోట్లు, రామకుప్పంకు చెందిన టీడీపీ నేత ఆనందరెడ్డి రూ.5 లక్షలు, కుప్పంకు చెందిన ప్రేమ్‌కుమార్ రూ.లక్షను విరాళంగా అందించారు.
ఈ సందర్భంగా వారిని సీఎం చంద్రబాబు అభినందించారు.




మళ్లీ జన్మంటూవుంటే..

## కుప్పం ముద్దుబిడ్డగానే పుడతా

- నేను రాలేకున్నా.. నన్ను ఆదరించారు
- శిరస్సు వంచి మీకు పాదాభివందనం
- ముఖ్యమంత్రి చంద్రబాబు భావోద్వేగం

కుప్పం (చైతన్య రథం): మళ్లీ జన్మంటూవుంటే కుప్పం ముద్దుబిడ్డగానే పుడతానని ముఖ్యమంత్రి చంద్రబాబు భావోద్వేగంతో వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం కుప్పంలో రెండు రోజుల పర్యటన సందర్భంగా మంగళవారం మధ్యాహ్నం స్థానిక బస్టాండ్ సెంటర్‌లో నిర్వహించిన బహిరంగసభలో చంద్రబాబు మాట్లాడారు. 'నేను మీదగ్గరకు వచ్చినా.. రాకున్నా నన్ను ఆదరించారు. ఆదరిస్తూనే ఉన్నారు. ఇప్పటివరకు నన్ను 8సార్లు గెలిపించారు. మీరుణమెలా తీర్చుకోవాలి. కుప్పం ప్రజలందరికీ శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నా. కుప్పం వ్యవహారాలు చూస్తున్న ఎమ్మెల్సీ శ్రీకాంత్, మంత్రి రాంప్రసాద్ రెడ్డి, మండల పార్టీ నేతలకు అభినందనలు. మొన్నటి ఎన్నికల్లో వైకాపాను చిత్తుచిత్తుగా ఓడించారు. ఈ ఎన్నిక ద్వారా ప్రజల భవిష్యత్తును తిరగరాయబోతున్నాం' అని వ్యాఖ్యానించారు. అహంకారంతో విర్రవీగితే.. ప్రజాస్వామ్యంలో వైకాపాకు పట్టినగతే పడుతుందని ప్రజలు నిరూపించారు. నా రాజకీయాలకు కుప్పం నియోజకవర్గం ఓ ప్రయోగశాల. వెనుకబడిన ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలనే కుప్పం నియోజకవర్గాన్ని ఎంచుకున్నా. చిత్తూరు జిల్లాలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశాం. వచ్చే ఐదేళ్లలో కుప్పం ప్రజల రుణం తీర్చుకుంటా. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలిపేందుకు ప్రయత్నిస్తా. మొన్నటి ఎన్నికల్లో సామాజిక న్యాయానికి పెద్దపీట వేశాం. కేబినెట్‌లో 8మంది బీసీలకు అవకాశం కల్పించాం. వైకాపా పాలన పీడకల. అలాంటి పాలన ఎప్పుడూ చూడలేదు. వైకాపా ప్రభుత్వ దౌర్జన్యాలను ప్రజలు అసహ్యించుకున్నారు. ఏ తప్పూ చేయకున్నా 30మంది కార్యకర్తలను జైల్లో పెట్టారు. కుప్పం ప్రశాంతమైన స్థలం. ఇక్కడ హింసకు చోటులేదు. కుప్పంలో రౌడీయిజం చేసేవారికి అదే కడపటి రోజు.. జాగ్రత్త' అని చంద్రబాబు హెచ్చరించారు.

# ఆరు నెలల్లో స్వర్ణకార కార్పొరేషన్

## మంత్రి నారా లోకేష్ హామీ ◆ "ప్రజాదర్బార్"కు పోటెత్తిన ప్రజలు







అమరావతి: సమస్యల పరిష్కారం కోసం సామాన్యుల నుంచి ఉద్యోగులు, యువకులు, వివిధ సంఘాల ప్రతినిధులు "ప్రజాదర్బార్"కు తరలివచ్చారు. ఉండవల్లిలో నివాసంలో విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్‌శాఖ మంత్రి నారా లోకేష్‌ను నేరుగా కలిసి తమ సమస్యలు విన్నవించారు. ఉదయం నుంచే రాష్ట్రవ్యాప్తంగా ప్రజా దర్బార్ కార్యక్రమానికి పెద్దఎత్తున తరలివచ్చారు. అందరి సమస్యలను ఓపిగ్గా విన్న యువనేత ఆయా సమస్యల సత్వర పరిష్కారానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు. మంగళగిరితో పాటు సుదూర ప్రాంతాల నుంచి వస్తున్న సామాన్య ప్రజలు "ప్రజాదర్బార్" కార్యక్రమం ద్వారా యువనేత తమకు అండగా నిలవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ఒక్కరి విన్నపాలను స్వీకరించి, నారా లోకేష్ ఆయా సమస్యలను సంబంధిత శాఖలకు పంపి పరిష్కారానికి చొరవ తీసుకోవడం ప్రజా ప్రభుత్వ పాలనకు నిదర్శనమని అభిప్రాయపడ్డారు.

### 6 నెలల్లో స్వర్ణకార కార్పొరేషన్

ఆరు నెలల్లో స్వర్ణకార కార్పోరేషన్ ఏర్పాటుచేసి కార్మికులను ఆదుకుంటామని మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా స్వర్ణకార కార్పోరేషన్ ఏర్పాటుచేసి ఆదుకోవాలని మంగళగిరికి చెందిన లక్ష్మీ నరసింహా గోల్డ్ స్మిత్ వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు యువనేతను కలిసి విజ్ఞప్తి చేశారు. నారా లోకేష్ చేతుల మీదుగానే ఈ సొసైటీ ఏర్పాటైంది. ఈసందర్భంగా యువనేత మాట్లాడుతూ.. స్వర్ణకార కార్పోరేషన్ ఏర్పాటుకు సంబంధించిన విధి విధానాలు ఏవిధంగా ఉండాలి,స్వర్ణకారులు ఎదుర్కొంటున్న సమస్యలపై అధ్యయనం చేసి వివరాలు సమర్పించాలని కోరారు. మంగళగిరిలో స్వర్ణకార వృత్తిపై ఆధారపడి అనేక మంది జీవనం సాగిస్తున్నారని, మంగళగిరిని గోల్డ్ హబ్‌గా రూపొందిస్తామనే హామీకి కట్టుబడి ఉన్నామని, ఆధునిక సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు.

### ఆర్కే రైట్ హ్యాండ్‌పై చర్యలు తీసుకోండి

ఉండవల్లి పంచాయతీలో మహిళా పారిశుద్ధ్య కార్మికులపై లైంగిక వేధింపులతో పాటు ఉద్యోగులను అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేస్తున్న సూపర్ వైజర్ పిల్లి చిరంజీవి, మాజీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి రైట్ హ్యాండ్‌గా పేరుగాంచిన డి.రాంబాబును విధుల నుంచి తొలగించాలని మహిళా కార్మికులు నారా లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. మహిళా కార్మికులపై ఇష్టాను సారంగా వ్యక్తిగత దూషణలకు దిగడంతో పాటు వేతనం తగ్గించారని ఫిర్యాదు చేశారు. తమ వేతనాలు పెంచాలని, రైతు కూలీ పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని యువనేతను కోరారు. మహిళా పారిశుద్ధ్య కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తున్న సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని లోకేష్ వారికి హామీ ఇచ్చారు.

### "ప్రజాదర్బార్"లో వినతుల వెల్లువ



గత వైసీపీ ప్రభుత్వం తొలగించిన సీఆర్డీయే పెన్షన్‌ను పునరుద్ధరించాలని మంగళగిరి నియోజకవర్గం యర్రబాలెంకు చెందిన తాడిబోయిన నాగరాజు నారా లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం పొందుగలలో తనకు వంశపారపర్యంగా వచ్చిన వ్యవసాయ భూమి, నివాస స్థలాన్ని తన బంధువులు కబ్జా చేశారని, వారిపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని మంగళగిరి చెందిన మల్లెల రామారావు కోరారు. అనారోగ్యంతో బాధపడుతున్న తన కుమార్తె వైద్యానికి ఆర్థికసాయం చేయాలని మంగళగిరి మండలం అత్మకూరుకు చెందిన ఎమ్.సుజాత కోరారు. డిగ్రీ చదివిన తనకు ఉద్యోగం కల్పించి ఆదుకోవాలని పాత మంగళగిరికి చెందిన నాగ భవాని విజ్ఞప్తి చేశారు. నూతనంగా ఏర్పాటు చేసిన మెడికల్ కాలేజీలలో వైసీపీ ప్రభుత్వం మేనేజ్ మెంట్ కోటా కింద 50 శాతం ఎంబీబీఎస్ సీట్లను భర్తీ చేసేలా జీవో నెం.107, 108 జారీ చేశారని, దీని వల్ల అర్హులైన పేద, మధ్య తరగతి విద్యార్థులు నష్టపోతున్నారని, తక్షణమే ఆయా జీవోలను రద్దుచేయాలని విద్యార్థులు, తల్లి దండ్రులు కోరారు. భర్త లేని తనకు ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని మంగళగిరికి చెందిన ఎస్.పద్మజ కోరారు. ఏపీ కోస్టల్ సెక్యూరిటీ పోలీస్,టెక్నికల్ బోటు సిబ్బందిని వైసీపీ ప్రభుత్వం విధుల నుంచి తొలగించందని, తిరిగి విధుల్లోకి తీసుకోవాలని ఏపీ కోస్టల్ సెక్యురిటీ పోలీస్ బోట్ క్రూస్ ఉద్యోగులు కోరారు. ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని లోకేష్ వారికి హామీ ఇచ్చారు.













# దేశం మెచ్చేలా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పంచాయతీరాజ్‌కు సొబగులు



- విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చేలా పని చేస్తా
- గత ప్రభుత్వంలో నాశనం అయిన వ్యవస్థలను గాడిలో పెట్టేలా కలిసికట్టుగా పని చేద్దాం
- ఉద్యోగులను చిన్నచూపు చూడను.. వారి నా కుటుంబ సభ్యులుగా పరిగణిస్తాను
- సమస్యలను వినేందుకు, వాటిని సాధ్యమైనంత వేగంగా పరిష్కరించేందుకు కృషి
- సమస్యలను చెప్పడమే కాదు... ఆమోదయోగ్యమైన పరిష్కార మార్గం సూచించండి
- పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఉద్యోగ సంఘాల నాయకులు, ఉద్యోగులతో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సమావేశం
- ఉద్యోగుల సమస్యలు ఆసాంతం వింటూ... వాటిని నోట్ చేసుకున్న పవన్ కళ్యాణ్

అమరావతి, చైతన్యరథం: 'భారత దేశం మెచ్చేలా, జాతి మొత్తం ఆంధ్ర ప్రదేశ్ వైపు తిరిగి చూసేంత అద్భుతంగా రాష్ట్ర పంచాయతీరాజ్ వ్యవస్థను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో పని చేద్దాం... దీనికి నేను కంకణబద్ధుడినై పని చేస్తాను. నా ఒక్కడి వల్లనే ఈ మహా క్రతువు పూర్తి కాదు. ఉద్యోగుల సహకారం, సూచనలు నాకు చాలా అవసరం. దీనికి ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషిస్తారని బలంగా విశ్వసిస్తున్నాను' అని ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖామాత్యులు కొణిదల పవన్ కళ్యాణ్ ఆకాంక్షించారు. గత ప్రభుత్వ పాలనలో వ్యవస్థలు పతనం అయ్యాయి అన్నారు. వాటిని తిరిగి గాడిలో పెట్టడం సాధారణ విషయం కాదు.. అయినా ప్రజలకు ఉపయోగపడేలా వ్యవస్థలకు మళ్లీ జీవంపోసేలా బలమైన సంకల్పంతో పని చేస్తానని ఉద్ఘాటించారు.

మంగళవారం మంగళగిరిలోని పవన్ కళ్యాణ్ నివాసంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలకు చెందిన ఉద్యోగ సంఘాల నాయకులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున కలిసి తమ సమస్యలపై వినతిపత్రాలు అందజేశారు. శాఖల్లోని సమస్యలు, గత ప్రభుత్వంలో రావాల్సిన బకాయిలు, వారి పదోన్నతులు, ఇతర శాఖా పరమైన అంశాలను పూర్తిస్థాయిలో పవన్ కళ్యాణ్‌కి నివేదించి, వాటి వివరాలను ప్రత్యేకంగా తెలియజేశారు. వీటిని ఆసాంతం విన్న ఉపముఖ్యమంత్రి వాటిని ప్రత్యేకంగా నోట్ చేసుకున్నారు.

### వ్యవస్థలను ఎంత తీవ్రంగా దెబ్బ తీశారో శ్వేత పత్రాల ద్వారా వెల్లడిస్తాము

వినతి పత్రాలను స్వీకరించిన అనంతరం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "గత ప్రభుత్వ పాలనలో రాష్ట్రాన్ని ఎంత తీవ్రంగా దెబ్బ తీశారనేది... వ్యవస్థలను ఎంత నాశనం చేశారనే విషయాలను, కీలక శాఖల్లోని వాస్తవాలను ప్రజల ముందుపెట్టేందుకు శాఖల వారీగా శ్వేత పత్రాలు విడుదలచేస్తాము. పంచాయతీరాజ్ వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడానికి అహర్నిశలు కృషిచేస్తాను. ఎంతో ఇష్టంతోనే ఈ కీలకమైన శాఖలను తీసుకున్నాను. వ్యవస్థ మొత్తం అద్భుతంగా పని చేసేలా ముందుకు తీసుకెళ్తాను. సరైన నాయకత్వం లేకపోతే వ్యవస్థలు ఎలా నాశనం అవుతాయో గత ప్రభుత్వ పాలకులు ప్రజలకు స్పష్టంగా తెలియజేశారు. మళ్లీ వ్యవస్థలను గాడిలోపెట్టేందుకు, అవి పూర్తిగా ప్రజల కోసం పని చేసేలా తయారు చేసేందుకు శక్తి వంచన లేకుండా పనిచేద్దాం. ఉద్యోగులకు అన్ని విధాలా అండగా నిలుస్తూ, సాధక బాధకాలను అర్థం చేసుకుంటూ పునరుత్తేజం కలిగించేలా పాలన ఉంటుంది.

### వింటాను... ఆలోచిస్తాను... పరిష్కారం చూపుతాను

ఉద్యోగులు ప్రభుత్వంలో భాగం. వారికి నేను ప్రత్యేకంగా గౌరవం ఇస్తాను. నేను ఒక ప్రభుత్వ ఉద్యోగి కొడుకునే. మీ సమస్యలన్నీ నాకు తెలుసు. ఒకటో తేదీన జీతం రాకపోతే ఎంత కష్టమో కూడా అర్థం చేసుకోగలను. నేను ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత రాత్రికి రాత్రి అద్భుతాలు చేసేస్తాను అని చెప్పను. ఉద్యోగుల వేదన వింటాను. వారి సూచనలను స్వీకరిస్తాను. మొదట మీ బాధలు ఆసాంతం వినేందుకు ప్రయత్నిస్తాను. అప్పటికప్పుడు పూర్తి చేసే సమస్యలు ఉంటే యుద్ధ ప్రాతిపదికన స్పందిస్తాను. ఓ సగటు సాధారణ మధ్య తరగతి ప్రభుత్వ ఉద్యోగి కుటుంబం నుంచి వచ్చిన స్థాయిని నేను ఎప్పుడు మరిచిపోను. మీ కష్టాలు అన్ని నాకు తెలుసు. ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొనే కష్టాలను నా కుటుంబంలోని కష్టాలుగానే చూస్తాను.

### గత ప్రభుత్వం మిమ్మల్ని భయపెట్టింది.. మేము మిమ్మల్ని అర్థం చేసుకుంటాం

పెను తుపాను తర్వాత మళ్లీ ఇంటిని చక్కదిద్దుకోవాలి. రాష్ట్రానికి అలాంటి సమయం ఇది. రాష్ట్ర భవిష్యత్తు కోసం కలిసికట్టుగా పాలకులు, ఉద్యోగులు పని చేసి వ్యవస్థలను నిలబెట్టాలి. ప్రజలకు పూర్తి స్థాయిలో వాటి సేవలు అందాలి. దీనికి ఏం చేద్దాం అనేది మీరు చెప్పండి. ఈ క్రతువులో మీ సమస్యలు ఉంటే వాటిని మాకు తెలియజేయండి. వ్యవస్థలతో పాటు ఉద్యోగుల సమస్యలు తీర్చే బాధ్యత తీసుకుంటాను. ఉద్యోగ సంఘాల నాయకులు సమస్యను వివరించడమే కాదు. దానికి అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారం కూడా సూచించండి. దానిపై తగిన సహేతుకమైన నిర్ణయం మేము తీసుకుంటాం. ప్రభుత్వ వెన్నెముక ఉద్యోగులే. వారిని నిర్లక్ష్యం చేసే వ్యక్తిని కాదు. చిన్న చూపు చూసే వ్యక్తిని అంతకంటే కాదు. మీ సమస్య నా సమస్యగా భావిస్తాను. మీ సమస్యలన్నీ వినగలిగే శక్తి పూర్తిస్థాయిలో ఉన్న వాడిని.

### కేంద్ర పథకాలకు మ్యాచింగ్ గ్రాంట్‌లను గత ప్రభుత్వం ఇవ్వలేదు

రాష్ట్ర విభజన తరువాత ఆంధ్రప్రదేశ్ తీవ్రంగా నష్టపోయింది.ఇప్పటికీ ఆర్థికంగా వణుకుతూనే ఉంది. ఆర్థికంగా రాష్ట్రం పరిస్థితి గాడిన పడాలి. దీనికి పాలకులు, ప్రభుత్వ ఉద్యోగుల సమన్వయం అవసరం. రాష్ట్రానికి పెట్టుబడులు రావడంతోపాటు బలమైన అభివృద్ధి జరిగితేనే రాష్ట్రం మళ్లీ గాడిన పడుతుంది. గత ప్రభుత్వంలో కేంద్రం నుంచి అందే పథకాలకు కనీసం మ్యాచింగ్ గ్రాంట్లు కూడా ఇవ్వకుండా,వాటి ప్రతిఫలాలు ప్రజలకు దక్కకుండా చేశారు. 15వ ఆర్థిక సంఘంకు సంబంధించి దాదాపు రూ.1600 కోట్లు రావాల్సి ఉంది.

జలజీవన్ మిషన్ వంటి గొప్ప పథకాలకు సరైన మ్యాచింగ్ గ్రాంట్లు ఇవ్వకపోవడంతో వాటి ఫలాలు అందలేదు. వాటన్నింటినీ సరిదిద్దాల్సిన అవసరం ఉంది. కేంద్ర పథకాలను పూర్తిస్థాయిలో వాడుకుంటే రాష్ట్రానికి చాలా మేలు జరుగుతుంది. రాష్ట్ర ప్రజల భవిష్యత్తు, భద్రత దృష్టిలో ఉంచుకొని పనిచేయాలి.

ఉద్యోగులకు జీతాలు పెంచడం మాట దేవుడెరుగు. ఒకటో తేదీన జీతాలు వస్తే చాలు అనే స్థితికి గత ప్రభుత్వం తీసుకెళ్లింది. అలాంటి పరిస్థితులు మళ్లీ ఉత్పన్నం కాకుండా కూటమి ప్రభుత్వం పాలనను ముందుకు తీసుకెళ్తుంది. దీనికి ఉద్యోగుల అందరి సహాయ సహకారాలు కావాలి.రాష్ట్ర పరిస్థితిని అర్థం చేసుకొని ఉద్యోగులంతా ఐక్యత పనిచేసి పాలనను సమర్థవంతంగా ముందుకు నడిపిస్తారని ఆకాంక్షిస్తున్నాను" అని పవన్ కళ్యాణ్ అన్నారు.

## టీడీపీ ఎంపీలకు త్రీలైన్ విప్ జారీ

అమరావతి (చైతన్యరథం): పార్లమెంట్ స్పీకర్ ఎన్నిక నేపథ్యంలో తెలుగుదేశంపార్టీ విప్ జారీ చేసింది. పార్టీకి చెందిన 16 మంది లోక్‌సభ సభ్యులకు త్రీ లైన్ విప్ జారీ చేసింది. రేపు లోక్‌సభకు తప్పనిసరిగా హాజరుకావాలని పార్టీ చీఫ్ విప్ జీఎం హరీష్ బాలయోగి పేర్కొన్నారు. రేపు ఉదయం 11గంటల నుంచి తప్పక లోక్‌సభలో ఉండాలని, ఎన్డీఏ స్పీకర్ అభ్యర్థికి ఓటు వేయాలని కూడా విప్‌లో పేర్కొన్నారు. రేపు ఉదయం 9.30 గంటలకు టీడీపీపీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు నేతృత్వంలో టీడీపీ ఎంపీల సమావేశం జరగనున్నది. సమావేశంలో స్పీకర్ ఎన్నికలో ఓటింగ్ విధానంపై ఎంపీలకు శ్రీకృష్ణ దేవరాయలు అవగాహన కల్పించనున్నారు. సమావేశం అనంతరం అందరూ కలిసి పార్లమెంట్‌కు టీడీపీ ఎంపీలు వెళ్లనున్నారు. ఏపీ బీజేపీ, జనసేన సభ్యులను కూడా సమావేశానికి టీడీపీ ఆహ్వానించను న్నది. మరోవైపు బీజేపీతోపాటు మిగిలిన ఎన్డీయే పక్షాలు కూడా తమ ఎంపీలకు త్రీలైన్ విప్ జారీ చేశాయి.

## నేడు పలు జిల్లాల్లో తేలికపాటి వర్షాలు

### వెల్లడించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ

అమరావతి(చైతన్యరథం): నేడు శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, కాకినాడ, కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల సంస్థ ఎండి రోణంకి కూర్మనాథ్ తెలిపారు. అలాగే విశాఖ పట్నం, అనకాపల్లి, నెల్లూరు, నంద్యాల వైయస్ఆర్, శ్రీ సత్య సాయి, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించారు. రేపు శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామ రాజు, విశాఖ పట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీవర్షాలు కురిసే అవకాశం ఉందని అలానే అనంతపురం, శ్రీ సత్యసాయి, వైయస్ఆర్, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.

## భాష, సంస్కృతి పరిరక్షణే జీడబ్ల్యూటీసీఎస్ లక్ష్యం



- వాషింగ్టన్ డీసీలో జూబ్లీ ఉత్సవాల లోగో ఆవిష్కరణ
- ముఖ్య అతిధులుగా పాల్గొన్న పలువురు ఎన్ఆర్ఐలు

అమెరికా(చైతన్యరథం): భాష,సంస్కృతి పరిరక్షణే సంస్థ లక్ష్యమని జీడబ్ల్యూటీసీఎస్ అధ్యక్షులు కృష్ణ లాం అన్నారు. అమెరికా రాజధాని వాషింగ్టన్ డీసీలో జీడబ్ల్యూటీసీఎస్ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలకు సంబంధించిన లోగోను ఆవిష్కరించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు.

ఈ సందర్భంగా కృష్ణ లాం మాట్లాడుతూ...అమెరికాలో ఐదు దశాబ్దాల క్రితం భాష, సంస్కృతి, ఆచార వ్యవహారాలను పరరక్షించుకునేందుకు ఏర్పడిన తొలిసంస్థ జీడబ్ల్యూటీసీఎస్ అని అన్నారు. తన భాషను, సంస్కృతిని విస్మరించిన ఏ జాతి మనుగడ సాగించలేదన్నారు. ఈ 50వసంతాల వేడుకల్లో కుల, మత, ప్రాంతాలకు అతీతంగా అమెరికాలో ఉన్న ప్రతిఒక్క తెలుగువారు భాగస్వాములై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున స్పందన లభించిందని... ఈఉత్సవాల నిర్వహణ కోసం ఇప్పటికే సుమారు ఐదు కోట్ల విరాళాలు ప్రకటించించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

తానా మాజీఅధ్యక్షులు సతీష్ వేమన మాట్లాడుతూ.. ఐదు దశాబ్దాల సుదీర్ఘ ప్రయాణంలో జీడబ్ల్యూటీసీఎస్ ఆధ్వర్యంలో కళలు, సాహిత్యం, క్రీడలు, విద్య, వైద్యానికి సంబంధించిన అనేక కార్యక్రమాలను చేపట్టారని తెలిపారు.

నరేన్ కొడాలి మాట్లాడుతూ..ఆధునిక జీవన శైలిలో సంస్కృతి, సంప్రదాయాలు మారుతున్నప్పటికీ మనం మాత్రం జీడబ్ల్యూటీసీఎస్ ద్వారా మన పండుగలను, సంప్రదాయాలను క్రమం తప్పకుండా పాటిస్తున్నామన్నారు.

గంగాధర్ నాదెండ్ల మాట్లాడుతూ.. తెలుగు జాతి ఔన్నత్యాన్ని, వైభవ ప్రాభావాలను భావి తరాలకు అందించే బాధ్యత ఈ తరంపై ఉందని గుర్తుచేశారు. అన్ని భాషల్లో, సంస్కృతుల్లో తెలుగువారు ముందుంటారని కొనియాడారు.

రవి పొట్లూరి మాట్లాడుతూ.. అమెరికాలో ఉన్న తెలుగువారిని ఒక గొడుగు కిందకు చేర్చి, తెలుగుజాతికి ఒక గుర్తింపు, గౌరవాన్ని జీడబ్ల్యూటీసీస్ తీసుకువచ్చిందన్నారు.

మన్నవ సుబ్బారావు, జక్కంపూడి సుబ్బారాయుడు, ముల్పూరి వెంకట్రావు, సాయిసుధ పాలడుగు, సత్యనారాయణ మన్నె, అనిల్ ఉప్పలపాటి, సాయి బొల్లినేని తదితరులు ప్రసంగించారు.

ఈ కార్యక్రమంలో సుశాంత్ మన్నె, భాను మాగులూరి, విజయ్ అట్లూరి, శ్రీనివాస్ గంగ, ఉమాకాంత్ రఘుపతి, యాష్ బొద్దులూరి, పద్మజ బేవర, చంద్ర మాలావతు, ప్రవీణ్ కొండక, రాజేష్ కాసరనేని, శ్రీవిద్య సోమ, సుష్మ అమృతలూరి, నాగ్ నెల్లూరి, అశోక్ దేవినేని, శ్రీనివాస్ పెందుర్తి, మురళి దొంతిరెడ్డి, తేజ రాపర్ల, వేణు జంగ తదితరులు పాల్గొన్నారు.

పుణ్యభూమి నా దేశం నమో నమామి

## సంపాదకీయం

### తీరుమారని జగన్

[illegible]

## మాటకు మాట



[illegible]



[illegible]

# పొలిటికల్ జోకర్‌లా..

[illegible]

మన్నవ సుబ్బారావు

[illegible]

చైతన్యరథం

# అడ్డగోలు నిర్మాణాలను చట్టం చూస్తూ ఊరుకోదు

- 26 జిల్లాలలో వైసీపీ కార్యాలయాల కోసం 2 ఎకరాల చొప్పున అక్రమంగా స్థలాల కేటయింపా?
- రూ. 900 కోట్ల విలువైన స్థలాల్లో ఒక్కదానికీ సరైన అనుమతి లేదు
- అధికారంలో ఉంటే మీ ఇష్టం వచ్చినట్లు కట్టుకుంటారా? రాష్ట్రం మీ సొంత జాగీరా?
- వైసీపీ పార్టీ కార్యాలయాల నిర్మాణానికీ, రాంకీ సంస్థకు ఏంటి సంబంధం?
- జగన్ రెడ్డి లండన్ భవనంలోకి వెళితే.. ఈ భవనాలన్ని అయోధ్య రామిరెడ్డి పరమవుతాయా?
- ప్రజా వేదికను కూల్చిన మీకు ఈ కూల్చివేతలను అడిగే నైతిక హక్కు లేదు
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య



అమరావతి, చైతన్యరథం: నాడు ప్రజా సమస్యల పరిష్కారానికి ఏర్పాటు చేసిన ప్రజా వేదిక అక్రమ నిర్మాణం అంటూ కూల్చివేసిన వైసీపీ నేతలు.. నేడు సక్రమం కాకుండా అక్రమంగా నిర్మించిన భవనాలను కూలుస్తుంటే ఎందుకు పెడబొబ్బలు, గగ్గోలు పెడుతున్నారని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య మండిపడ్డారు. టీడీపీ మంగళగిరి జాతీయ ప్రధాన కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ "అధికారం ఉందని అడ్డగోలుగా నిర్మాణాలు చేస్తే చట్టం చూస్తూ ఊరుకుంటుందా జగన్ రెడ్డి.. చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుంది. అధికారం ఉందని...అధికారం మీకే శాశ్వతమనే భ్రమలో 26జిల్లాలలో వైసీపీ కార్యాలయ నిర్మాణం కోసం 2 ఎకరాల చొప్పున అక్రమంగా స్థలాలు కేటా యించారు. రూ.900 కోట్ల విలువైన స్థలాలకు ఒక్క దానికి కూడా సరైన అనుమతి తీసుకోలేదు. అధి కారంలో ఉంటే మీ ఇష్టం వచ్చినట్లు కట్టుకుంటారా? రాష్ట్రం మీ సొంత జాగీరా? మా కార్యాలయాలు పడగొడతున్నారంటూ ఇప్పుడు గగ్గోలు పెడుతున్నారు. దెయ్యాలు వేదాలు వల్లించినట్లు. మీ కార్యాలయాలు పడగొట్టడం లేదు అక్రమంగా ఏ పర్మిషన్‌లు తీసు కోకుండా నిర్మించిన అక్రమ కట్టడాలను పడగొడు తున్నారు. ప్రజా వేదిక ఏపార్టీది కాకపోయి, ఏవ్యక్తికి చెందింది కాకపోయినా చంద్రబాబు అక్కడ ప్రజా సమస్యలు పరిష్కరించారని, ప్రజా సమస్యలపై నిర్ణ యాలు తీసుకున్నారన్న అక్కసు, ఈర్ష్యతో కూల గొట్టారు. శ్రీకాకుళం, అనకాపల్లి, పార్వతీపురం,కాకినాడ, రాజమండ్రి, ఏలూరు, విజయవాడ, తాడేపల్లి, నరసరావుపేట,నెల్లూరు, నంద్యాల, పుట్టపర్తి, బాపట్ల, కడప, తిరుపతుల్లో అనుమతులు లేకుండా నిర్మాణాలు మొదలు పెట్టారు. ఏ జిల్లాలో కూడా పర్మిషన్ తీసుకోలేదు. అధికారం మీ చేతుల్లో ఉంటే అక్రమ నిర్మాణాలు చేపడతారా? అక్రమాలు సక్రమం అవుతాయా?

### వైసీపీ కార్యాలయాలకు రాంకీ అయోధ్య రామిరెడ్డికి ఏంటి సంబంధం?

సుప్రింకోర్టు తీర్పును ఉల్లంఘించి, గ్రీన్ ట్రిబునల్ ఆదేశాలు లెక్కపెట్టకుండా అక్రమంగా పార్టీ కార్యాలయాలను పంటకాలువలు,ప్రభుత్వ భూముల్లో చేపడితే చట్టం ఊరుకుంటుందా? పార్టీ కార్యాలయాలు అన్ని రాంకీ అయోధ్య రామిరెడ్డి గారు నిర్మిస్తారట.. ఎలా? వైసీపీ ఎత్తిపోతే దొడ్డిదారిన రాంకీ అయోధ్యరామిరెడ్డికి వైసీపీ భవనాలను కట్టబెట్టేందుకు జగన్‌రెడ్డి దురాలోచనగా ఉంది. పార్టీ కార్యాలయాల నిర్మాణంకు రాంకీ సంస్థకు సంబంధం ఏంటి? రాంకీ సంస్థ వైసీపీకి పార్టీకి స్వచ్ఛందంగా భవనాలను నిర్మిస్తామని ప్రకటన చేస్తుందా? జగన్‌రెడ్డి లండన్ భవనంలోకి వెళితే ఈ భవనాలు అన్ని అయోధ్య రామిరెడ్డి పరం అవుతాయా? అయోధ్యరామిరెడ్డి పేరిట స్థలాలు భవనాలు అన్ని ఎందుకు ఉన్నాయో జగన్‌రెడ్డి సమాధానం చెప్పగలడా? వైసీపీకి అధికారం ఇచ్చింది దోచుకు తింటానికా? పైగా సంగనాచి ఏడుపులు మొసలి కన్నీరు కరుస్తున్నారు.

### అన్ని అనుమతులతో చట్టబద్దంగా టీడీపీ కేంద్ర కార్యాలయం నిర్మాణం

మళ్లీ టీడీపీ కార్యాలయం కట్టుకోవడానికి మేము ఒప్పుకున్నామని సిగ్గులేకుండా చెబుతున్నారు.ఎన్ని కేసులు పేట్టారు. అది కప్పి పెడితే పోతుందా? 22.06. 2015న అత్మకూరు గ్రామంలో ర్వే నెం.392లో 3.65 ఎకరాల భూమిని జీవో నెం.228 ద్వారా టీడీపీ పార్టీ కార్యాలయం నిర్మాణం కోసం అప్పగించడం జరిగింది. లీజ్ డీడీ, సేల్ డీడీ, మార్టిగేజ్ డీల్, సీఆర్ డీ అనుమతి తరువాతే మంగళగిరిలో జాతీయపార్టీ కార్యాలయం నిర్మించడం జరిగింది. అను మతులు అన్ని తీసుకున్న తరువాతే చట్టబద్దంగా టీడీపీ పార్టీ ప్రధాన కార్యాలయం నిర్మించారు. ఆయినా ఆళ్ల రామకృష్ణారెడ్డి సుప్రిం కోర్టులో కేసు వేయిస్తే టీడీపీ పార్టీ కార్యాలయం సక్రమ నిర్మాణమేనని ఆ చెంప ఈచెంప వాయించారు. వైసీపీ చేపట్టినవి అన్ని అక్రమ కట్టడాలే.. ఇకనైన జగన్‌రెడ్డి మొసలు కన్నీరు కార్చడం ఆపాలి.

### అక్రమ కట్టడాల కూల్చివేతలను అడిగే హక్కు లేదు

అన్ని అనుమతులు ఉన్నాయి కాబట్టే జగన్‌రెడ్డి చేయి టీడీపీ ఆఫీసుపై పడలేదు. లేదంటే ఈ దుర్మార్గుల చేతిలో టీడీపీ కార్యాలయం ధ్వంసం అయ్యేది. తాడేపల్లిలో మీరు కట్టుకున్న ప్రధాన కార్యాలయానికి కార్పొరేషన్, సీఆర్డీఏ పర్మిషన్ తీసుకున్నారా సేల్ డీడ్ సరిగా ఉందా, మార్టిగేజ్ డీడ్ రాయించారా? ఇక మీదనైనా అన్ని పర్మిషన్‌లు తీసుకుని వైసీపీ భవనాలు నిర్మించుకోవాలి.. అక్రమంగా నిర్మిస్తే చట్టం,ప్రభుత్వం ఊరుకోదు. అధికారం శాశ్వతం కాదని చట్టాలు శాశ్వతమని గుర్తుపెట్టుకోవాలి. చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు ఇరిగేషన్ సైట్ విజయవాడలో టీడీపీ పార్టీ కార్యాలయానికి కావాలంటే ఇవ్వడానికి వీల్లేదని ఇరిగేషన్‌శాఖ చెప్పింది.వాళ్లకు ఉన్న అనుమాలు తీర్చి డిమాండ్ చేసిన డబ్బులు కట్టి చట్టబద్దంగా తీసుకోవడానికి సంవత్సరకాలం పట్టింది. మీకులాగ దోచేయండి కొట్టేయండి అని మా చంద్రబాబు చెప్పరు. వైసీపీ నేతలు అక్రమంగా కట్టిన భవనాలు అన్ని కూల్చివేయడం సక్రమమే. అవి సక్రమం అయితే పడగొడుతుంటే కోర్టుకు వెళ్లకుండా ఉంటారా మీరు. అధికారంలో మీరే శాశ్వతంగా ఉంటారని ఇలాంటి తప్పుడు పనులకు పూనుకున్నారు. ప్రజా వేదికను కూల్చిన మీకు ఈ కూల్చివేతలను అడిగే హక్కు లేదు. కూల్చివేతలపై వైసీపీ నేతలు చేస్తున్న వాదనల్లో పసలేదు" అని వర్ల రామయ్య పేర్కొన్నారు.

## అరెస్ట్ నుంచి రక్షణ కల్పించలేం

**హైకోర్టులో విశాఖ మాజీ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణకు ఎదురు దెబ్బ**

అమరావతి, హైదరాబాద్: విశాఖ మాజీ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణకు హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. అరెస్టు నుంచి రక్షణ కల్పిస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని హైకోర్టు తేల్చి చెప్పింది. హయగ్రీవ సంస్థ భూముల వ్యవహారంలో మాజీ ఎంపీపై కేసు నమోదు అయిన సంగతి తెలిసిందే. కేసును కొట్టేయాలని హైకోర్టులో ఎంవీవీ సత్యనారాయణ క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. ఈలోపు అరెస్ట్ నుండి రక్షణ కల్పిస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. కేసు ఎఫ్ఐఆర్ దశలో ఉన్నందున మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని కోర్టు స్పష్టం చేసింది. ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేసుకోవాలని సూచించింది. పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేయాలంటూ ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణ రెండు వారాలకు వాయిదా వేసింది.

## ఆళ్లగడ్డలో టీడీపీ మహిళా నేత హత్య

- కళ్లల్లో కారంచల్లి బండరాళ్లతో మోది హతమార్చిన దుండగులు
- దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన టీడీపీ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ

ఆళ్లగడ్డ (చైతన్యరథం): ఆళ్లగడ్డలో టీడీపీ నేత అట్ల భాస్కర్‌రెడ్డి భార్య శ్రీదేవిని గుర్తుతెలియని దుండగులు హత్య చేశారు. కళ్లల్లో కారం చల్లి మరీ బండరాళ్లతో మోది చంపారు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఎమ్మెల్యే



అఖిల ప్రియకు శ్రీదేవి సన్నిహితురాలు. తాజాగా జరిగిన ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో సైతం అఖిల ప్రియకు మద్దతుగా భార్యభర్తలు ప్రచారం చేశారు.పలు కార్యక్రమంలో పాల్గొని అఖిలప్రియకు ఆమె తోడుగా నిలిచారు. శ్రీదేవి హత్యతో ఆళ్లగడ్డలో టెన్షన్ వాతావరణం నెలకొంది. అల్లర్లు చెలరేగే అవకాశం ఉండడంతో పోలీసులు భారీగా మోహరించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో శ్రీదేవి భౌతికకాయాన్ని టీడీపీ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చూస్తూ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఘటనకు సంబంధించి పోలీసులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఘటనకు పాల్పడిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని నిందితులు ఎంతటి వారైనా శిక్షిస్తామని భూమా అఖిలప్రియ వెల్లడించారు.

# టీడీపీకి మాత్రమే పింఛన్లపై పేటెంట్

## - మాజీ మంత్రి జవహర్

- ఇచ్చిన హామీల అమలు చేస్తున్న చంద్రబాబుపై ప్రశంసలు
- రాష్ట్రంలో సంబరాలు మొదలయ్యాయి
- పింఛన్‌దారులను మోసం చేసిన జగన్‌రెడ్డి
- హామీల అమలుపై జగన్‌రెడ్డి చర్చకు సిద్ధమా?
- అన్నప్రాసన రోజే ఆవకాయ పెట్టమనేలా వైసీపీ నేతల తీరు



అమరావతి, చైతన్యరథం: అన్నప్రాసన రోజే అవకాయ పెట్టమనేలా వైసీపీ నేతల తీరు ఉందని.. పదవి పోయి పదిరోజులు కూడా కాకుండానే అది ఎప్పుడు చేస్తావ్ ఇది ఎప్పుడు చేస్తావ్ అంటూ పేర్ని నాని,కొడాలి లాంటి నేతలు నోరు పారేసుకోవడం సిగ్గుచేటని మాజీ మంత్రి కేఎస్ జవహర్ మండిపడ్డారు. మంగళగిరి టీడీపీ జాతీయ ప్రధాన కార్యాలయంలో అయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ "రాష్ట్రంలో సంబరాలు చేసుకునే పరిస్థితి వచ్చింది. చంద్రబాబు ఇచ్చిన ఐదు గ్యారెంటీలు మొదటి సంతకంతోనే అమలుపై రాష్ట్ర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. టీడీపీకి మాత్రమే పింఛన్లపై పేటెంట్ ఉంది. చరిత్రలో నిలిచిపోయే విధంగా పింఛన్‌లను ఎన్టీఆర్ పరిచయం చేశారు. 30 రూపాయలు ఉన్న పింఛన్ అప్పటి కాంగ్రెస్ కేవలం రూ.75 మాత్రమే పెంచారు. నాడు చంద్రబాబు రూ.75 ఉన్న పింఛన్‌ను 200కు పెంచారు. వైసీపీ అధికారంలోకి రావడానికి రూ.2000 ఉన్న పింఛన్‌ను 3 వేలకు పెంచుతానన్న జగన్‌రెడ్డి సంవత్సరానికి రూ.250 పెంచుతూ పింఛన్ దారులను దారుణంగా మోసం చేశారు. సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా అధికారంలో లేని మూడు నెలలతో కలిపి జూలై 1న రూ.7000లను పింఛన్ దారులకు అందించడానికి కేబినెట్ ఆమోదించడం హర్షణీయం. పింఛన్ మీద ఆదారపడిన వ్యక్తులు, మహిళలు చంద్రబాబు చేసిన పనిపై హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికల స్టంట్ కోసం పింఛన్లు ఆపి వృద్ధుల మరణానికి కారణమైన పాపం జగన్‌రెడ్డిని వెంటాడింది. అన్ని హామీలు అమలు చేశానని గొప్పలు చెప్పుకుంటున్న జగన్‌రెడ్డి ఏ హామీని అమలు చేశాడో చెప్పడానికి చర్చకు సిద్ధమా? నేను చర్చకు సిద్ధం. పెంచిన నాలుగువేల పింఛన్‌లో రూ.2,845ను చంద్రబాబే పెంచారు. మిగిలిన వారు పెంచింది కేవలం రూ.1100 చిల్లరే.

### పింఛన్ల సంఖ్యను పెంచిన చంద్రబాబు

సామాజిక బాధ్యతతో ఒంటరి మహిళలకు పింఛన్ ఇచ్చి వృద్ధులకు పింఛన్ పెంచి అదుకున్న మహనీయుడు చంద్రబాబు. రాష్ట్రాభివృద్ధి కోసం తపిస్తున్న నాయకుడు చంద్రబాబు. అలాంటి వ్యక్తికి ప్రజల సహకారం, దీవెనలు అవసరం. పదవి పోయి పదిరోజులు కూడా కాకుండానే అదిఎప్పుడు చేస్తావ్ ఇది ఎప్పుడు చేస్తావ్ అంటూ పేర్ని నానిలాంటి నేతలు పేలుతున్నారు. వైసీపీ నేతలకు మెదడు పొదై ఏమి మాట్లాడుతున్నారో తెలియడంలేదు. కుటుంబాలకు వృద్ధులు బరువుకాదు బాధ్యత అనేది తెలియజేసేందుకే పింఛన్‌ను అందజేస్తున్నారు. 2014 జూన్ నాటికి 39 లక్షలు ఉన్న పింఛన్‌లను చంద్రబాబు 54,25000 లకు పెంచారు. జగన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో ఎక్కడా పింఛన్‌లు పెంచిన దాఖలాలు లేవు.

### ఒకటో తారీఖునే పింఛన్ల పంపిణీ

డప్పుకళాకారులు, చర్మకారులు, చెప్పులు కుట్టేవారు గౌరవ ప్రదంగా బ్రతికేలా పింఛన్ ఇచ్చి ఉదారతను చాటుకున్న గొప్ప వ్యక్తి చంద్రబాబు. 1వ తారీఖునే సచివాలయ సిబ్బందితో ఇంటింటికి పింఛన్లు పంపిస్తాం. ప్రతి నెల నాలుగు వేల పింఛన్ ఇంటికి వస్తుంది. ఇచ్చి హామీలు అమలు చేయడం చంద్రబాబుకే సాధ్యం.

చంద్రబాబు పాలనలో స్వర్ణయుగం మొదలవుతోంది. ఒకవైపు ఆదాయం పెంచుతూనే సంక్షేమానికి పెద్దపీట వేయబోతున్నాం. పేదలపట్ల, వృద్ధుల పట్ల, వితంతువుల పట్ల చంద్రబాబుకు ఏవిధమైన వైఖరి ఉందో పెంచిన పింఛనే తెలియజేస్తుంది. అన్నప్రాసన రోజు అవకాయ పెట్టమనేలా వైసీపీ నేతలు వ్యవహరిస్తున్నారు. పేర్నినాని, కొడాలి నాని, జగన్‌రెడ్డిలు మాత్రమే సైకోలు కాదు అనుచరులు కూడా అలాగే ఉన్నారు. బెంగుళూరు ఉదంతమే ఉదాహరణ. ఇచ్చిన హామీలన్ని అమలు చేస్తాం. సంక్షేమ రాజ్యాన్ని తీసుకొస్తాం. జగన్ రెడ్డి మళ్లీ అధికారంలోకి రాలేదని వాళ్ల కార్యకర్తలే చెబుతున్నారు. తన అనుంగులకు బిల్లులు క్లియర్ చేసి చిన్న చిన్న కాంట్రాక్టర్లకు ఆపారు. అందుకే రాళ్లతో దాడి చేశారు.

జగన్‌రెడ్డి వారినుండి తప్పించుకోవడానికి బెంగళూరు పారిపోయాడు. జగన్‌రెడ్డికి మొదటి నుండి భయమే... నేడు సెంట్రల్ జైల్‌కు కూడా లేని సెక్యూరిటీ తన ఇంటికి పెట్టుకున్నాడు.. హెలిప్యాడ్ కూడా ఇంట్లోనే ఉంది. కోడికత్తి డ్రామాలు, జగన్‌రెడ్డి వలన ఇబ్బంది పడిన వ్యక్తులతో ఏర్పడిన భయం వలన తనకు అభద్రత ఉంటే ఉండొచ్చు. అందుకే 980మందికి సెక్యూరిటీని పెట్టుకున్నారు. ఒక ప్రధానికి కూడా ఇంత సెక్యూరిటీ ఉంటుందో లేదో తెలియదు. చేసిన నేరాలు వెంటాడుతాయన్న భయంలో జగన్‌రెడ్డి ఉన్నాడు" అని జవహర్ విమర్శించారు.



# ఉప్పొంగిన కుప్పం!

- పర్యటనలో చంద్రబాబుపై పూలవర్షం
- మంగళహారతులతో ఆహ్వానించిన మహిళలు
- అభివృద్ధి వరాలు కురిపించిన చంద్రబాబు

కుప్పం (చైతన్యరథం): కుప్పం ఉప్పొంగిపోయింది. అఖండ విజయాన్ని సాధించి రాష్ట్రాధినేతగా సొంత నియోజకవర్గానికి వస్తున్న చంద్రబాబును చూసేందుకు, పలకరించేందుకు అశేషంగా కదలివచ్చిన జనవాహినితో కుప్పం ఉప్పొంగిపోయింది. రోడ్డు మార్గాన ప్రత్యేక వాహనంలో అందరినీ పలకరిస్తూ వెళ్తున్న చంద్రబాబుపై అభిమానులు పూలవర్షం కురిపించారు.

మంగళహారతులతో మహిళలు స్వాగతం పలికారు. ఎక్కడికక్కడ గజమాలలతో స్వాగతం పలికారు. కూటమి విజయాన్ని తమ విజయంగా భావిస్తూ.. తనపట్ల ఆదరణ చూపిస్తున్న కుప్పం ప్రజలను చూసి చంద్రబాబు భావోద్వేగానికి గురయ్యారు. తను వచ్చినా రాకున్న తన కోసం ప్రాణం పెట్టే కుప్పం ప్రజల రుణం తీర్చుకుంటానని చంద్రబాబు హామీ ఇచ్చారు. మళ్లీ జన్మంటూవుంటే కుప్పం గడ్డకు ముద్దుబిడ్డగా జన్మిస్తానని భావోద్వేగంతో ప్రకటించారు. ఐదేళ్లుగా అభివృద్ధికి దూరంగా ఉండిపోయిన కుప్పంలో -అభివృద్ధి పనులు ఇవాళ్టినుంచే ప్రారంభిస్తున్నట్టు చంద్రబాబు ప్రకటించారు. నియోజకవర్గంలోని ప్రతి ఊరిలో తాగునీరు, డ్రైనేజీలు, వీధిదీపాలు ఏర్పాటు చేస్తామన్నారు. అన్ని గ్రామాలకు కుళాయి ద్వారా తాగునీరు అందిస్తానని, ఎన్టీఆర్ సుజల స్రవంతి ద్వారా మళ్లీ మినరల్ వాటర్ ఇస్తామన్నారు. అన్ని గ్రామాలు, పంట పొలాల వద్దకు రోడ్లు వేసామని, కుప్పంలోని నాలుగు మండలాలను ఆదర్శ పట్టణాలుగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. వీలైనంత తొందరలోనే కుప్పానికి విమానాశ్రయం వస్తుంది. స్థానిక ఉత్పత్తులను కుప్పం నుంచి ఎయిర్ కార్గో ద్వారా విదేశాలకు పంపిద్దామంటూ నియోజకవర్గ ప్రజల హర్షధ్వానాల మధ్య చంద్రబాబు ప్రకటించారు.














## ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆదేశాలతో కదిలిన యంత్రాంగం



గుంటూరు (చైతన్యరథం): గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో వర్షాకాలం వచ్చిందంటే అత్యంత సమస్యాత్మకంగా ఉన్న పీకలవాగు పొంగి ఇళ్లలోకి నీరు చేరుతుందని, గత వైసీపీ ఈ వాగులో పూడిక తొలగింగించిన పాపాన పోలేదని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై గత ఆదివారం కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మున్సిపల్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పీకల వాగు సమస్యపై ప్రధానంగా గళమెత్తారు. అత్యవసరంగా దీనిని పరిష్కరించాల్సిందే అంటూ అధికారులను ఆదేశించారు. నాయకుల ఆదేశాల మేంకు స్పందించిన మునిసిపల్ అధికారులు మంగళవారం పూడికతీత పనులు ప్రారంభించారు. దేవాపురం నుండి మొదలైన పనులను ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆదేశాల మేరకు స్థానిక డివిజన్ టీడీపీ అధ్యక్షులు పోపూరి నరేంద్ర మరియు స్థానిక నేతలు పర్యవేక్షించారు. గళ్ళా మాధవి, పెమ్మసాని చంద్రశేఖర్ అధికారులను ఆదేశించిన 48గంటల్లోనే అధికారులు పనులు చేయటానికి పూనుకోవటంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## రాజభవనాల రక్షణ కోసం ఏకంగా ప్రత్యేక చట్టమా?

**- జగన్‌పై దేవినేని ఉమామహేశ్వరరావు ఫైర్**



అమరావతి (చైతన్యరథం): దక్షిణ కొరియా అధ్యక్షుడు కిమ్‌ను తలదన్నే పెత్తందారీ వ్యవహార శైలి జగన్‌రెడ్డిది అని టీడీపీ నేత దేవినేని ఉమా మహేశ్వరరావు మండి పడ్డారు. తన రాజభవనాల రక్షణ కోసం ఏకంగా ప్రత్యేక చట్టమే చేశాడంటూ తీవ్రంగా విమర్శించారు. సొంత ప్యాలస్‌ల రక్షణకు వందల కోట్ల ప్రజా ధనం ఖర్చు చేశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన ఇంట్లో ఉన్నపుడు ఏకంగా 986 మందితో సెక్యూరిటీ పెట్టుకున్నాడని, బయటకు అడుగు పెడితే దానికి మూడు రెట్లు అధికంగా సిబ్బందిని ఏర్పాటు చేసుకున్నాడని ఆరోపించారు. దారిపొడవునా పరదాలు కప్పి, అడుగడుగుకో పోలీస్‌ను నిలబెట్టి రాష్ట్రంలో పర్యటించే వాడని తీవ్ర విమర్శలు చేశారు. తన కుటుంబం, తన రాజభవనాల రక్షణకోసం ప్రత్యేక చట్టం చేయడంతో పాటు తన నివాస పరిసరాల్లో 48 చెక్ పోస్టులు, రిక్ట్రాక్టబుల్ గేట్లు, బూమ్ బారియర్లు, టైర్ కిల్లర్లు, బొలార్డ్స్ లాంటి విస్తు గొలుపే అనవసర చర్యలు తీసుకున్నారని విమర్శించారు. తన తాడేపల్లి ప్యాలెస్ కు కూతవేటు దూరంలో జరిగిన అత్యాచారం, అరాచకాలను మాత్రం పట్టించుకోలేదని ఆరోపించారు. ప్రజల భద్రత గాలికి వదిలేసి వారి సొమ్ముతో విలాసాలు అనుభవించే నువ్వు పెత్తందారివి కాక మరేమిటి? అంటూ ఉమా విమర్శించారు.



మంగళగిరి డీజీపీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్‌కు నూతనంగా నియమితులైన రాష్ట్ర డీజీపీ ద్వారకా తిరుమలరావుని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, అనంతరం శుభాకాంక్షలు తెలిపారు.

## త్వరలోనే నియోజకవర్గంలోని
# ప్రతి గ్రామానికి స్వచ్ఛమైన తాగునీరు

**- మున్సిపల్ కమిషనర్, పలు శాఖల అధికారులతో ప్రత్తిపాటి సమీక్ష**



చిలకలూరిపేట (చైతన్యరథం): సాధ్యమైనంత త్వరలోనే నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి స్వచ్ఛమైన తాగునీరు అందిస్తామని మాజీమంత్రి, చిలకలూరిపేట తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు వ్యాఖ్యానించారు. జల్‌జీవన్ మిషన్ వంటి కేంద్ర ప్రభుత్వ పథకాలనూ సమన్వయం చేసుకుని ఇంటింటికీ కుళాయి కనెక్షన్ల ద్వారా రక్షిత మంచినీరు సరఫరా చేస్తామని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం చిలకలూరిపేట పట్టణం మున్సిపల్ కమిషనర్, పలువురు ప్రభుత్వ అధికారులతో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు సమీక్షించారు. పల్నాడు జిల్లా పంచాయతీరాజ్ ఈఈ, పంచాయతీరాజ్ డిప్యూటీ ఈఈ (పీఐయూ), ఆర్ డబ్ల్యూఎస్ అధికారులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చిలకలూరిపేట నియోజకవర్గంలో పెండింగ్ పనులపై ఆరా తీసిన ప్రత్తిపాటి పలు అభివృద్ధి కార్యక్రమాలు ఆగిపోయాయని.. వాటిని త్వరిత గతిన పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి స్వచ్ఛమైన తాగునీరు అందిస్తామన్న హామీకి అనుగుణంగా ఆర్.డబ్ల్యూఎస్ అధికారులకు సూచనలు చేశారు.

ప్రతి కుళాయి నుంచి స్వచ్ఛమైన తాగునీరు అందేలా అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. పాడైపోయిన, పాతబడిన మంచి నీటిపైప్‌లైన్ల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పగుళ్లు, అపరిశుభ్ర వాతావరణం ఉన్న ప్రదేశాల నుంచి వచ్చే పైపులైన్ల నిర్వహణలో అత్యంత జాగ్రత్తగా ఉండాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ గ్రామాల్లో ప్రధాన సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నారనీ చెప్పారు ప్రత్తిపాటి. అనంతరం నియోజకవర్గంలోని జడ్పీ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పోతవరం, నాదెండ్ల కస్తూర్బా గాంధీ విద్యాలయాల వసతిగృహాల సిబ్బంది ప్రత్తిపాటిని మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు.

## మంత్రి నారా లోకేష్ సహకారంతో
# 80 మంది మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ

**- శిక్షణ పొందిన "56"వ బ్యాచ్ మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు, సర్టిఫికేట్స్ పంపిణీ**

**- కుట్టుమిషన్లు, సర్టిఫికేట్స్ పంపిణీ చేసిన నియోజకవర్గ తెలుగు మహిళలు**



మంగళగిరి (చైతన్యరథం) : మానవవనరులు, ఐటి, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజి శాఖల మంత్రి నారా లోకేశ్ సహకారంతో నిర్వహిస్తున్న స్త్రీశక్తి కార్యక్రమం ద్వారా తాడేపల్లి పట్టణం, తాడేపల్లి రూరల్ మండలంలో కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు మంగళవారం ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. మంగళగిరి టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్ లో నియోజకవర్గ తెలుగు మహిళల ఆధ్వర్యంలో సర్టిఫికెట్లు, కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. 56వ బ్యాచ్‌లో 60 రోజుల పాటు శిక్షణ పొందిన 80 మంది మహిళలకు కుట్టుమిషన్లు అందజేశారు. మహిళల అభ్యున్నతి కోసం, వారి జీవనోపాధి కోసం కృషి చేస్తున్న మంత్రి నారా లోకేష్ కు కుట్టుమిషన్లు అందుకున్న లబ్ధిదారులు ధన్యవాదములు తెలియజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్‌ను అత్యధిక మేజార్టీతో గెలిపించిన నియోజకవర్గ మహిళలకు ధన్యవాదాలు తెలిపారు. మహిళలు ఆర్థికంగా స్థిరపడితే ఆ కుటుంబం అన్నివిధాలా ప్రగతి సాధిస్తుందన్న ఆలోచనతోనే నారా లోకేష్ స్త్రీశక్తి కార్యక్రమాన్ని నెలకొల్పినట్లు తెలిపారు. నారా లోకేష్ నియోజకవర్గంలోని వేలాది మంది మహిళలకు స్త్రీశక్తి ద్వారా శిక్షణ ఇచ్చి కుట్టు మిషన్లు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా నారా లోకేష్ పనిచేస్తున్నారని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేస్తారని పేర్కొన్నారు.

## ఎన్నికల హామీలన్నీ చంద్రబాబు అమలు చేయడం ఖాయం

**- టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వైవీబీ రాజేంద్రప్రసాద్**



ఉయ్యూరు (చైతన్యరథం) : ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటిని సీఎం చంద్రబాబునాయుడు ఖచ్చితంగా అమలు చేస్తారని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వైవీబీ రాజేంద్రప్రసాద్ వ్యాఖ్యానించారు. ఎన్డీయే కూటమి విజయోత్సవ సంబరాల్లో భాగంగా ఉయ్యూరులోని వైవీబీ రాజేంద్రప్రసాద్ నివాసంలో కూటమి నేతలు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శ్రేణులకు పంపిణీ చేశారు. అనంతరం వై.వీ.బీ మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో చంద్రబాబు ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేస్తారని, ఇప్పటికే అందుకు సంబంధించిన తొలి ఐదు సంతకాలు చేశారని అన్నారు. మెగా డీఎస్సీ, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, సామాజిక పింఛన్లు రూ. 3 వేల నుంచి రూ.4 వేలకు పెంపు, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, స్కిల్ గణన వంటి వాటికి రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలపడం సంతోషంగా ఉందన్నారు. రాబోయే రోజుల్లో ఇచ్చిన హామీలన్ని అమలు చేయడం జరుగుతుందని ఒక వైపు రాష్ట్రాభివృద్ధి, మరోవైపు సంక్షేమంతో రాష్ట్రానికి అన్ని మంచి రోజులు వచ్చాయని అన్నారు.

## తిరుమల కొండ పైన తిష్ట వేసిన 'డీ' గ్యాంగ్

**- 'డీ' గ్యాంగ్‌ను కొండ నుండి తరిమి కొట్టాల్సిన అవసరం ఉంది**

**- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ డిమాండ్**



చిత్తూరు (చైతన్యరథం): ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన హిందూధర్మిక క్షేత్రం తిరుమల కొండ పైన ఇంకా కూడా డీ గ్యాంగ్ (ధర్మారెడ్డి గ్యాంగ్) ఇంకా కూడా తిష్ట వేసి ఉందని, ముఖ్యమైన విభాగాలలో కరుణాకర్‌రెడ్డి మనుషులు తిష్ట వేసి దళారీతనానికి పాల్పడుతున్నారని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ వ్యాఖ్యానించారు. ధర్మారెడ్డి ఈవోగా ఉన్నప్పుడు తిరుమల కొండపైన పాకిన డీ గ్యాంగ్ చేసిన అరాచకాలకు అడ్డుఅదుపులేకుండా పోయిందన్నారు.

సామాన్య భక్తులను వేధించడమే కాకుండా సేవా టికెట్లనే అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్న ఈ గ్యాంగ్ ఇంకా కూడా తిరుమల కొండపై ఉందన్నారు. ఈ గ్యాంగ్ సభ్యులందరినీ కూడా గుర్తించి తరిమికొట్టి తిరుమల పవిత్రతను కాపాడవాల్సిన అవసరమం ఉందన్నారు. ఈ విషయంపైన టీటీడీ ఈవో దృష్టికి, రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టి కూడా తీసుకెళ్లి డీ గ్యాంగ్ అరాచకాలపై పూర్తిస్థాయి విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలన్నారు.

# పోలవరం కుడి కాలువలను పరిశీలించిన టీడీపీ నేతలు

**- ఆయకట్టుదారులకు పట్టిసీమ ద్వారా గోదావరి అందించాలని గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ ఆదేశాలు**

గన్నవరం (చైతన్యరథం): గన్నవరం నియోజకవర్గంలోని పోలవరం కుడికాలువ కింద ఉన్న ఆయకట్టుదారులకు పట్టిసీమ ద్వారా గోదావరి జలాలను అందించడానికి వెంటనే ప్రణాళిక తయారు చేయాలని గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు జలవనరులశాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సూచనలతో మంగళవారం ఉదయం హనుమాన్‌జంక్షన్ పోలవరం కుడి ప్రధాన కాలువ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఆరేటి హనుమాయమ్మ, హనుమాన్ జంక్షన్ విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.శ్రీనివాసరావు, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణరావు, రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి గుండపనేని ఉమావరప్రసాద్, కార్యదర్శి వేములపల్లి శ్రీనివాసరావు, రంగన్నగూడెం సర్పంచి కసుకుర్తి రంగామణి, వీరవల్లి సర్పంచ్ పిల్లా అనిత తదితరులతో కూడిన ప్రతినిధి బృందం తొలిత పోలవరం కుడి కాలువ రంగన్నగూడెం గ్రామంలోని 129 కిలోమీటర్ల దగ్గర వెట్టివాగు మీద గతంలో మోటార్లు ఏర్పాటు చేసిన ప్రాంతాన్ని పరిశీలించి ఆయకట్టు రైతులతో చర్చించారు. అనంతరం రంగన్నగూడెం ఊర చెరువుకు సాగునీరు వెళ్ళే పాయింట్, ఎన్.ఎస్.పి సబ్ మైనర్ నుంచి సాగునీరు వెళ్లే పాయింట్ తర్వాత రేమల్లె, వేలేరు, వీరవల్లి, కోడూరుపాడు, బండారుగూడెం, అంపాపురం, పల్లెర్లమూడి ఎస్కేపు తదితర ప్రాంతాలను పరిశీలించి సాగునీరు గ్రామాల ఆయకట్టుకు చేరడానికి అవసరమైన మోటార్లు దానికి తగినట్టుగా విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఒక నివేదికను రూపొందించి గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావుకు అందచేయడానికి పయనమయ్యారు. ఈ సందర్భంగా రంగన్నగూడెం



నుండి ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ... 2015 నుంచి 2019 వరకు పట్టిసీమ నుంచి కృష్ణా డెల్టాకు 358 టీఎంసీలు సాగునీరు ఇవ్వటం వలన కృష్ణా డెల్టా రైతులకు 45,000కోట్లు ఆదాయం రావడమే కాకుండా భారతదేశ జీడీపీలో కృష్ణాజిల్లా రెండవ స్థానంలో నిలిచిందన్నారు. ఒకవారం రోజుల్లో పట్టిసీమ ద్వారా గోదావరి జలాలు గన్నవరం ప్రాంతానికి వస్తున్న నేపథ్యంలో పోలవరం కుడికాలువ నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులను దృష్టిలో పెట్టుకొని కుడికాలువ కింద ఆయకట్టుకు గోదావరి జలాలను గ్రావిటీ ద్వారా, అవసరమైన చోట్ల మోటార్ల ద్వారా అందించటానికి గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు కార్యాచరణ ప్రణాళిక రూపొందించడం అభినందనీయమన్నారు.

# చంద్రబాబునాయుడును కలసిన చంద్రగిరి ఎమ్మెల్యే



కుప్పం (చైతన్యరథం): తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షు లు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని ఆయన సొంత నియోజక వర్గమైన చిత్తూరు జిల్లా కుప్పం లో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని కలిసి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. నారా చంద్రబాబు నాయుడు రెండు రోజుల పర్యటన నిమిత్తం మంగళవారం మధ్యాహ్నం ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా కుప్పంలోని పి.ఈ.ఎస్ మెడికల్ కాలేజీ హెలిప్యాడ్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే పులివర్తి నాని, తమ అధినేత నారా చంద్రబాబునాయుడును మర్యాదపూర్వకంగా కలిశారు. చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యే నానిని ఆప్యాయంగా పలకరించారు. ఆరోగ్యం ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. ఇంకా కొన్ని రోజులు విశ్రాంతి తీసుకోవాలని సూచించారు.

చంద్రగిరి నియోజకవర్గ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. చంద్రగిరిని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని చంద్రబాబు మాట ఇచ్చారు. ప్రస్తుత విజయం ఆరంభం మాత్రమేనని దీనిని మరింత దీర్ఘకాలం కొనసాగించేందుకు కృషి చేయాలని ముఖ్యమంత్రి అన్నారు. నిత్యం ప్రజలతో మమేకమై ఉండాలన్నారు.

# ఓటమి నైరాశ్యంలో జగన్‌రెడ్డి సూక్తులు

**- జగన్‌కు, చంద్రబాబుకు నక్కకు నాగ లోకానికి ఉన్నంత తేడా ఉంది**

**- మరోసారి తన నక్క వినయాలతో ప్రజల్ని మభ్యపెట్టే ప్రయత్నం**

**- టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి మన్నవ మోహనకృష్ణ మండిపాటు**



గుంటూరు (చైతన్యరథం): వంద ఎలుకలను మింగిన పిల్లి సత్యవచనాలు ప్రవచించినట్లు, గత వైసీపీ ప్రభుత్వంలో కరుడుగట్టిన ప్యాక్షనిస్టుగా, నీతిమాలిన రాజకీయాలు చేసిన జగన్... అకృత్యాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచారు. నేడు ఓటమి నైరాశ్యంలో సూక్తులు వల్లించడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నేత మన్నవ మోహనకృష్ణ వ్యాఖ్యానించారు. తాను చేసిన పాపాలు దాచిపెడుతూ తనదరిద్రపు పాలనను గొప్పగా చెప్పుకొంటూ జగన్ మురిసిపోవడం చూస్తుంటే... గురివింద తన అందాన్ని తానే చూసుకుని గొప్పగా వర్ణించుకొన్నట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయనంత అరాచకం జగన్మోహన్‌రెడ్డి చేశారని, ఎన్నికల్లో ఘోరంగా ఓటమి చెందడంతో... ఏమైందో తెలియదు, ఏం జరిగిందో దేవుడికే తెలియాలి అంటూ ఇప్పుడు శోకాలు పెట్టడం విడ్డూరంగా ఉందన్నారు. తాను ఏదో రాష్ట్రం కోసం జీవితాన్ని దారపోసినట్లు విలవిలాడిపోతూ నక్క వినయాలతో ప్రజల్ని తిరిగి మభ్యపెట్టాలని చూడటం దుర్మార్గమన్నారు. వైసీపీ పాలనకు టీడీపీ పాలనకు నక్కకు నాగ లోకానికి ఉన్నంత తేడా ఉందని, ఇందుకు చీరాల అత్యాచార ఘటనే నిదర్శనమన్నారు. ఘటన జరిగిన 38 గంటల్లోనే దోషుల్ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారని, గతంలో జగన్ ఇంటికి కూతవేటు దూరంలో ఒక యువతిపై అత్యాచారం జరిగితే ఐదేళ్లు పాటు ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఈ మేరకు సోమవారం మన్నవమోహనకృష్ణ గుంటూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... 'ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు పాలన చేపట్టిన అనంతరం రాష్ట్రంలో పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. ఏళ్ల తరబడి ప్రభుత్వ నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువతకు చంద్రబాబు న్యాయం చేశారు. ఒకేసారి 16,437 పోస్టులకు నోటిఫికేషన్ ఇస్తూ మెగాడీఎస్సీ విడుదల చేయడంతో నిరుద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే తొలి ఐదు సంతకాలకు సోమవారం జరిగిన ఏపీ క్యాబినెట్ ఆమోదముద్ర వేయడం శుభసూచికం. అత్యంత వివాదాస్పదమైన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయడంతో పాటు... రైతులకు పాతవిధానంలోనే పాస్ బుక్‌లు కల్పించాలని క్యాబినెట్ నిర్ణయం తీసుకోవడం సంతోషకరంగా ఉంది. పండుటాకులకు పెద్ద పండగ ముందే వచ్చింది. రూ.3 వేలుగా ఉన్న పింఛన్లను రూ.4 వేలకు పెంచడమే కాకుండా గత ఏప్రిల్, మే, జూన్ నెలలకు కలిపి మొత్తం రూ.7 వేలు అందించడం అభినందనీయం. వైసీపీ పాలనలో రూ.2 వేలుగా ఉన్న పింఛన్‌ను రూ.3 వేలు పెంచేందుకు జగన్ ఐదేళ్లుగా ఆపసోపాలు పడ్డారు. వైసీపీ పాలనలో రాష్ట్ర వ్యాప్తంగా మూతపడిన అన్న క్యాంటీన్లను తిరిగి పునరుద్ధించడంతో పేదవారి ఆకలి, దప్పికలు తీరనున్నాయి. యువతలో ఉన్న నైపుణ్యాభివృద్ధిని వెలికితీసేందుకు చేపట్టిన స్కిల్‌గణన కార్యక్రమానికి సైతం మంత్రివర్గం ఆమోదం తెలిపింది. వీటితో పాటు ఎన్టీఆర్ యూనివర్సిటీకి వైఎస్ఆర్ పేరు తొలిగించి తిరిగి ఎన్టీఆర్ పేరు కొనసాగిస్తూ నిర్ణయం తీసుకోవడం, రాష్ట్రంలో గంజాయిని అరికట్టేందుకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు, అమరావతి, పోలవరం, గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతిపై శాఖల వారీగా శ్వేతపత్రాలు విడుదల వంటి నిర్ణయాలతో రాష్ట్రంలో పరిపాలన తిరిగి గాడిన పడిందని, రాష్ట్రానికి తిరిగి మంచిరోజులు వచ్చాయని ప్రజలు భావిస్తున్నారు.' అని మోహనకృష్ణ వ్యాఖ్యానించారు.

# భ్రష్టు పట్టించిన ఆరోగ్య యూనివర్సిటీకి పూర్వ వైభవం

**- టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడు ఎం.థారునాయక్ మండిపాటు**



అమరావతి (చైతన్యరథం): వైసీపీ ఐదేళ్ల పాలనలో రాష్ట్రం పూర్తిస్థాయిలో భ్రష్టు పట్టిందని, ఎన్నో ప్రజావ్యతిరేక కార్యక్రమాలు చేపట్టిన జగన్... ఎన్టీఆర్ యూనివర్సిటీకి ఉన్న పేరును తొలగించి, తన తండ్రి వైఎస్ఆర్ పేరు పెట్టుకోని దారిద్రాత్మక తప్పు దేశారని టీడీపీ రాష్ట్ర ఎస్టీసెల్ అధ్యక్షుడు ఎం.థారునాయక్ వ్యాఖ్యానించారు. గడిచిన ఐదేళ్లలో ఆరోగ్య రంగాన్ని పూర్తిగా సర్వనాశనం చేసిన వైసీపీ ప్రభుత్వం... యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు తొలగించడం దారుణమన్నారు. దేశంలోనే తొలి ఆరోగ్య విశ్వవిద్యాలయం 1986 నవంబరులో విజయవాడ సిద్ధార్థ ప్రభుత్వ వైద్య కళాశాల ఆవరణలో అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ఏర్పాటు చేశారని తెలిపారు. వైద్యరంగానికి చెందిన 26 మెడికల్, డెంటల్, ఆయుర్వేద, హెూమియో, నర్సింగ్ కళాశాలలను ఒకేగూటి కిందకు తీసుకొచ్చారని, యూనివర్శిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్‌గా ఆయన నామకరణం చేశారని తెలిపారు. తర్వాత కొన్నేళ్లకు ఆంధ్రప్రదేశ్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ మార్చారు. 1998లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు యూనివర్సిటీకి దీనికి... ఎన్టీఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ పేరు పెట్టారు. ఆ తర్వాత వైఎస్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఎన్టీఆర్ పేరు ముందు డాక్టరు జోడించారు. అలాంటిది 2022లో ఎన్టీఆర్ పేరును పూర్తిగా వైసీపీ ప్రభుత్వం తొలగించడం గమనార్హం. వైసీపీ ప్రభుత్వం ఎన్టీఆర్ పేరును మార్చడంతో జాతీయ, అంతర్జాతీయ విద్యా సంస్థల్లో ఇక్కడి విద్యార్థులు ఎన్నో ఇబ్బందులు పడాల్సి వచ్చిందన్నారు. చాలామంది విద్యార్థులకు 2022కు ముందు వచ్చిన డిగ్రీ పట్టా డాక్టర్ ఎన్టీఆర్ పేరుతో ఉండగా, ఆ తర్వాత వచ్చిన పీజీ పట్టా వైఎస్ పేరుతో ఉండడంతో విదేశాల్లోని విశ్వవిద్యాలయాలు ఎన్నో అభ్యంతరాలు పెట్టాయి.. అలాగే విశ్వవిద్యా లయంలో ఉంచిన ఎన్టీఆర్ విగ్రహాన్ని కూడా తొలగించడానికి శతవిధాలా ప్రయత్నించారు. ఉద్యోగుల నుంచి వ్యతిరేకత రావడంతో ఈ చర్యను విరమించు కున్నారు. కానీ.. విశ్వవిద్యాలయం ఎదుట వైఎస్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి తృప్తిపడ్డారు. విశ్వవిద్యాలయం ఖాతాలో ఉన్న రూ.400 కోట్లను మళ్లించి తీసుకెళ్లిపోయారు. ఉద్యోగులు రోజుల తరబడి పోరాటం చేసినా.. ఫలితం లేకపోయింది. ఈ దెబ్బకు విశ్వవిద్యాలయం ఆర్థికపరిస్థితి కూడా దిగజారిపోయింది. గతంలో ఎప్పుడూ లేని విధంగా మహనీయుల పేర్లను తొలగించి కొత్తవి పెట్టుకునే విష సంస్కృత లేదు. తాజాగా మళ్లీ ఆరోగ్య విశ్వవిద్యాలయానికి డాక్టర్ ఎన్టీఆర్ పేరుని పెడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలోని మంత్రివర్గం ఆమోదించటం ఆనందదాయకమని ఎం. థారు నాయక్ వివరించారు.

# ఐదేళ్లలో ఒక్క టీచర్ పోస్టూ భర్తీ చేయని జగన్ సర్కార్



**- విజయనగరంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పర్యటన**

విజయనగరం(చైతన్యరథం): కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్నికల హామీల అమలుపై దృష్టి పెట్టిందని చిన్న, మధ్యతరహా పరిశ్రమల శాఖ మంత్రి కొం డపల్లి శ్రీనివాస్ అన్నారు. మెగా డీఎస్సీని ప్రకటించటం, పెంచిన పింఛన్ల పంపిణీకి చర్యలు చేపట్టడమే ఇందుకు నిదర్శనమని వ్యాఖ్యానించారు. విజయనగరంలో పర్యటించిన ఆయన ఐబీ అతిథి గృహంలో కూటమి కార్యకర్తలు, నాయకులు, అభిమానులు కలుసుకుని అభినందనలు తెలియచేశారు. పలు సమస్యలపై ప్రజలు మంత్రికి వినతులు అందచేశారు.

ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి మీడియాతో మాట్లాడారు. వైసీపీ గత ఎన్నికల హామీల్లో ఇచ్చిన మెగా డీఎస్సీని గాలికొదిలేసిందన్నారు. ఐదేళ్లలో ఒక్క టీచర్ పోస్ట్ కూడా భర్తీ చేయలేదని మండిపడ్డారు. చివరిలో ఎన్నికల సమయంలో నోటిఫికేషన్ ఇచ్చి వైసీపీ ప్రభుత్వం హడావుడి చేసిందన్నారు. అయితే ప్రస్తుతం అధికారం చేపట్టిన వెంటనే కూటమి ప్రభుత్వం 16,347పోస్టులతో డీఎస్సీ ప్రకటించిందని గుర్తు చేశారు.

# రాష్ట్ర అభివృద్ధికి ఒక సైనికుడి మాదిరిగా పనిచేస్తా

**- స్వయం ఉపాధి నిమిత్తం ఇస్త్రీబండిని, కుట్టుమిషన్లను అందచేసిన ఎమ్మెల్యే**
**- 10వ డివిజన్లో పర్యటించిన ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్**



**విజయవాడ తూర్పు (చైతన్యరథం):** రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం కూటమి ప్రభుత్వం వల్లనే సాధ్యమని, రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేనంతగా ప్రజలంతా కూటమికి 65 శాతం ఓట్లు వేశారని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. రాష్ట్రాభివృద్ధిలో తాను కూడా ఒక సైనికుడి మాదిరిగా పనిచేస్తానని ఆయన చెప్పారు.

మంగళవారం ఉదయం తూర్పు నియోజకవర్గ పరిధిలోని 10వ డివిజన్లో ఫన్టైమ్స్ రోడ్డులో తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె పర్యటించారు. డివిజన్‌లోని ఇంటింటికి వెళ్ళి కాలనీ వాసులతో ఆయన మాట్లాడారు. అనంతరం డివిజన్‌లో స్వయం ఉపాధి చేసుకునేందుకు అట్లూరి మోహనకుమార్ కొనుగోలు చేసి ఇచ్చిన కుట్టుమిషన్, ఇస్త్రీబండిని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ రాజధానిని అడ్డుకునేందుకే వైఎస్.జగన్మోహన్ రెడ్డి కావాలనే స్పీడ్ యాక్సెస్ రోడ్డుకు అడ్డుగా వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయాన్ని నిర్మాణం చేశారని, అందువల్లనే కూల్చివేయడం జరిగిందన్నారు. ప్రజా అవసరాల కోసం ప్రజాధనాన్ని వెచ్చించి నిర్మాణం చేసిన ప్రజావేదిక కూల్చివేతను, ఏవిధమైన అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మాణం చేసిన వైఎస్సార్సీపీ పార్టీ కార్యాలయ కూల్చివేత వ్యవహారాన్ని పోల్చడం సరికాదన్నారు. రాజధానికి దారి లేకుండా చేయదానికే వైఎస్. జగన్మోహన్‌రెడ్డి స్పీడ్యాక్సెస్ రోడ్డును అక్రమించి పార్టీ కేంద్ర కార్యాలయాన్ని నిర్మాణం చేశాడని చెప్పారు. జగన్మోహన్‌రెడ్డి ఏ పని చేసినా కుట్ర కోణం ఉందని చెప్పారు. పేదలందరికి ఇళ్ళ కేటాయింపు పేరుతో అమరావతి నిర్మాణాన్ని అడ్డుకోవాలని జగన్మోహన్ రెడ్డి ప్రయత్నించారన్నారు. పేదలపై ప్రేమతో కాకుండా రాజధానిని అడ్డుకోవాలనే ఉద్దేశ్యంతో అమరావతిలో రాజధాని భూములను ఇళ్ళ స్థలాల ఇస్తున్నట్లు నాటకాలు ఆడారన్నారు. రాజధాని నిర్మాణం వల్ల పనులు, చదువు, ఉద్యోగాలు, వ్యాపారాలు చేసుకునే వారికి అవకాశాలను కల్పిస్తోందన్నారు. రాజధాని నిర్మాణం వల్ల ప్రభుత్వానికి ఆదాయం వస్తోందన్నారు. అభివృద్ధి, సంక్షేమాన్ని తీసుకుని చంద్రబాబు నాయుడు పాలన సాగిస్తున్నారని చెప్పారు. చంద్రబాబునాయుడు పాలనలో ప్రతి ఒక్కరికి లబ్ధి జరుగుతుందన్నారు. చంద్రబాబు పాలనలో ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా ముందుకు సాగుతుందని తెలిపారు. ఫించను సొమ్మును వెయ్యి రూపాయలకు పెంచడానికి జగన్మోహన్ రెడ్డికి ఐదు సంవత్సరాలు పట్టిందని, అదే చంద్రబాబు నాయుడు ఒకే ఒక్క సంతకంతో మూడు వేలు ఉన్న ఫించనును వెయ్యి పెంచి రూ.4 వేలు చేశారని చెప్పారు. కులాలు, మతాలు చూడకుండా, ఉద్యోగులలతో పాటు అన్ని వర్గాల ప్రజలతో 65 శాతం ఓట్లు సాధించడం కూటమి వల్లనే సాధ్యమైందన్నారు. కూటమిలోని పార్టీలు ఒకరికి ఒకరు సహకరించుకుంటూ రాష్ట్రాన్ని అభివృద్ధిలో పయనింపచేయాలని, అందుకు తామంతా సైనికులుగా పనిచేస్తామని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దేవినేని అపర్ణ, ముమ్మనేని ప్రసాద్, చెన్నుపాటి ఉషారాణి, అట్లూరి మోహనకుమార్, డా.వై. రమేష్, కోనేరు నరేంద్ర, పి. జగన్మోహనరావు, మన్నే జయప్రకాష్, మార్త సూర్యకుమారి, వాసు, అరుణ తదితరులు పాల్గొన్నారు.

# ఐదు హామీలపై మాట నిలబెట్టుకున్న సీఎం చంద్రబాబు నాయుడు

**- రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి లుక్కా సాయిరాం ప్రసాద్ గౌడ్**



విజయవాడ (చైతన్యరథం): రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడంలో చంద్రబాబు ఆయనకు ఆయనే సాటని...రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి లుక్కా సాయిరాం ప్రసాద్ గౌడ్ అన్నారు. జిల్లాపార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మొదటి క్యాబినెట్ మీటింగ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు ఐదు హామీలపై క్యాబినెట్లో ఆమోదింప చేసుకొని, అన్న మాట నిలబెట్టుకున్నందుకు కృతజ్ఞతలు, అభినందనలు తెలియజేశారు. మెగా డీఎస్సీ పోస్టులు భర్తీ చేయడానికి అంగీకారం తెలపడం జరిగిందని... ఇచ్చిన మాట ప్రకారం నాలుగు వేల రూపాయలు పెన్షన్ మరియు మూడు నెలలు ఎన్నికల హామీ ప్రకారం వెయ్యి రూపాయలు చొప్పున కలిపి గ్రామ సచివాలయ ఉద్యోగుల ద్వారా జులై 1 నుండి ఉదయం 6 గంటల నుండి మొత్తం 7000 రూపాయలు పంపిణీ చేయుటకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.అలాగే వికలాంగులకు 3000 రూపాయలు పెన్షన్ 6000 రూపాయలకు పెంచి గత మూడు నెలలు ఇచ్చిన హామీ ప్రకారం నెలకు 3000 చొప్పున, 9000 రూపాయలు కలిపి 15 వేల రూపాయలు జులై ఒకటో తారీఖున ఇంటి వద్దనే పంపిణీకి ఏర్పాటు చేయుచున్నారు. పెన్షన్ దారులు ఎవరు కూడా సచివాలయాలకు వెళ్ళవలసిన అవసరం లేదని, అందరికీ ఇంటి వద్దనే అందజేయడం జరుగుతుందని తెలిపారు.పేదలకు గత తెలుగుదేశం ప్రభుత్వంలో అన్న క్యాంటీన్ ద్వారా ఐదు రూపాయలకే కడుపునిండా టిఫిన్, భోజనం అందజేసే వారని, జగన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత అన్న క్యాంటీన్ రద్దు చేసి పేదవాడి కడుపు కొట్టాడు అన్నారు. కానీ చంద్రబాబు ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు నెల నుండి దాదాపు 200 అన్న క్యాంటీన్లు ప్రారంభించుటకు నిర్ణయం తీసుకోవడం జరిగిందని, ఐదు రూపాయలకే భోజనం, టిఫిన్ పేదవారికి అందించడానికి చర్యలు ప్రారంభించారు అన్నారు.

జగన్ రెడ్డి భూకబ్జాలు పాలపడానికి తీసుకువచ్చిన చట్టం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అని, దాని దురుద్దేశాలు, రైతుల బాధ చంద్రబాబు దృష్టికి వచ్చిన వెంటనే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేస్తానని ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్ర క్యాబినెట్లో రద్దు చేస్తూ తీర్మానాలు చేయడం జరిగిందని, ఇది రైతులకు శుభపరిణామం అన్నారు.

రైతు పట్టాదారు పాసుపుస్తకాల మీద గతంలో జగన్ రెడ్డి తన ముఖచిత్రాన్ని వేసుకొని రైతులకు పంపిణీ చేయడం జరిగిందని, తద్వారా వైసీపీ నాయకులు, కబ్జాదారులు తమ పొలాలను అక్రమిస్తారని ఆందోళన వ్యక్తం చేయడం జరిగిందని, దీనికి అనుగుణంగా పట్టాదారు పాసుపుస్తకం పై వెంటనే ఫోటోలు తీసివేయడానికి, రైతు పాసు పుస్తకం పై ఎవరి ఫోటోలను ముద్రించవద్దని ఆదేశాలు ఇవ్వడం జరిగిందని, దీనిపై రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరును గతంలో జగన్ రెడ్డి దుర్మార్గంగా వైఎస్ఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరుగా మార్పు చేయటం జరిగిందని, దీనిపై విద్యార్థులు, ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేయడం జరిగిందని, వీటిని దృష్టిలో పెట్టుకొని తిరిగి ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీగా నామకరణం చేయడం జరిగిందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం చంద్రబాబు మాట నిలబెట్టుకున్నారని, అభివృద్ధితో పాటు సంక్షేమం కూడా సమపాళ్లలో చంద్రబాబు చేస్తారని అనడానికి ఇదే గీటు రాయి అని లుక్కా వ్యక్తం చేశారు.

# స్పాట్ లోనే సమస్యలకు పరిష్కారం

**- వైసీపీ ప్రభుత్వ లోపాలు బయటకు తీస్తాం**
**- డయేరియా ప్రబలకుండా అధికారులు చర్యలు చేపట్టాలి**
**- పట్టణంలో తొలి అధికారక పర్యటనలో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**



**నందిగామ (చైతన్యరథం):** ప్రజా సమస్యలపై సమీక్షలను ఏసీ రూములకో సోఫా సెట్లకో పరిమితం చేయకుండా, సమస్య ఉన్న ప్రాంతంలోని సమీక్షించి సత్వర పరిష్కారానికి ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య చర్యలు చేపట్టారు. సమస్యలపై ఆమె తీరు ప్రజలకు తమ భవిష్యత్తు పై భరోసా కలిగిస్తుంటే.. సమీక్ష సమయంలో ప్రతి విషయంపై లోతైన అవగాహనతో తంగిరాల సౌమ్య చేస్తున్న స్పష్టమైన సూచనలు అధికారులకు విధి నిర్వహణలో ప్రజల సమస్యల పట్ల ఎంత బాధ్యతగా ఉండాలో అర్థమయ్యేలా చేస్తున్నాయి.

ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పదవీ ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత పట్టణంలో తొలి అధికారక పర్యటన చేపట్టారు. నందిగామ పట్టణంలో స్థానిక రైతు బజార్ వద్ద అన్న క్యాంటీన్ భవనాన్ని అధికారులతో కలసి పరిశీలించారు.

అనంతరం రామన్నపేట రోడ్డు వాటర్ ట్యాంక్ ల వద్ద ఆర్ డబ్ల్యుఎస్ అధికారులతో సమీక్ష నిర్వహించి, 7వ వార్డులో పర్యటించారు. ఈ క్రమంలో ఆమె మాట్లాడుతూ.. నందిగామ అన్న క్యాంటీన్ బిల్డింగ్‌కు 9 లక్షలతో మరమ్మత్తులు చేపట్టనున్నట్లు అధికారులు తెలిపిన విషయం పేర్కొన్నారు. పేదోడికి పట్టెడన్నం పెట్టాలన్నదే కూటమి లక్ష్యమని, వైసీపీ అధికారంలోకి వచ్చి పేదోడికి అన్నం పెట్టే క్యాంటీన్లను నిర్లక్ష్యంగా విచక్షణ లేకుండా జగన్ రెడ్డి మూసేసి వినాశకర పరిపాలన సాగించారన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు పిలుపుతో గత ఐదేళ్ళుగా అన్న క్యాంటీన్ నిర్వహణకు సహకరించిన దాతలకు ధన్యవాదాలు తెలిపారు. సీఎం తొలి ఐదు సంతకాల్లో అన్న క్యాంటీన్లపై సంతకం చేసారని, సంక్షేమ కార్యక్రమాలు వస్తాయని, ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చే ప్రయత్నం జరుగుతుందన్నారు. గ్రామాల్లో అధ్వానంగా ఉన్న పారిశుధ్యం ప్రక్షాళన చేస్తామన్నారు. గత పాలకులు ఎంత దారుణంగా వ్యవహరించారో గుర్తుచేశారు.



ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు యథావిధిగా అంబేద్కర్ విదేశీ విద్య అని పేరు పెట్టడం పట్ల దళిత నాయకులంతా హర్షం వ్యక్తం చేస్తూ నిడదవోలు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి బూరుగుపల్లి శేషారావుని వేలివెన్ను గ్రామంలోని ఇంటి దగ్గర సత్కరించి అంబేద్కర్, నారా చంద్రబాబు నాయుడు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.

# వైకాపా కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న కాపు సంఘనేతలు, మహిళలు



**అనకాపల్లి (చైతన్యరథం):** నియోజకవర్గంలో జీవీఎంపీ 84వ వార్డు, కెఎన్ఆర్ పేటలో అక్రమంగా ఎటువంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్న వైకాపా కార్యాలయం వద్ద కాపు సంఘం నేతలు, మహిళలు నిరసన తెలియజేసారు. ఈ సందర్భంగా గత టీడీపీ ప్రభుత్వంలో నారా చంద్రబాబు నాయుడు ఈ స్థలాన్ని కాపు భవనం కోసం కేటాయిస్తే వైకాపా ప్రభుత్వం దానిని పార్టీ కార్యాలయానికి మార్చేసిందని కోణతాల రామకృష్ణ, సీఎం రమేష్, పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. ఎన్నికలలో ఈ భవనాన్ని కాపులకు ఇస్తామన్నారని ఇప్పుడు కాపులందరు కూడా కూటమి విజయానికి కృషి చేసినందున వెంటనే ఈ భవనాన్ని కాపులకు కాపు సామాజిక భవనంగా ఇవ్వాలని కోరారు.



# గంజాయి మత్తులో చిత్తవుతున్న యువత

**రాష్ట్ర భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాల్సిన యువత గంజాయి మత్తులో చిత్తవుతోంది. కిక్కు కోసం, కొత్తదనం కోసం కొందరు విద్యార్థులు మత్తుకు అలవాటు పడి బానిసలుగా మారుతున్నారు. నిర్మానుష్య ప్రాంతాలను అడ్డాలుగా మార్చుకుని.. నిషాలో తూగుతున్నారు. ఎక్కడో రాష్ట్ర సరిహద్దుల్లో ఉండే మహమ్మారి గంజాయి ఇప్పుడు గ్రామీణ యువత చేతుల్లో మరి ముఖ్యంగా 17సంవత్సరాల నుండి 30 సం..వయస్సు కలిగిన యువకులు ఎక్కువగా గంజాయి మహమ్మారి బారిన పడుతున్నారు.**

చదువుకునే విద్యార్థులు.. ఉన్నత విద్య, ఉద్యోగాలు సాధించాల్సిన యువత గంజాయి,డ్రగ్స్‌కు అలవాటుపడి బంగారు భవితను చేజేతులా నాశనం చేసుకుంటున్నారు. కుటుంబానికి, గ్రామానికి మంచి పేరు తెస్తాడని తల్లిదండ్రులు కన్న కలలను వమ్ము చేస్తున్నారు. యువత మత్తు పదార్థాలకు అలవాటు పడి చోరీలకు పాల్పడుతున్నారు. అడిగిన సమయంలో డబ్బులు ఇవ్వకపోతే కుటుంబ సభ్యులపై దాడులకు సైతం వెనకాడటం లేదు. నాడు పట్టణాలకే పరిమితమైన దందా నేడు గ్రామాలకు పాకింది.

దేశంలో గంజాయి విక్రేతలు కొత్త మార్గాలను అన్వేషిస్తున్నారు. చాక్లెట్ల రూపంలో విక్రయిస్తూ యువత, చిన్నారులను లక్ష్యంగా చేసుకుంటున్నారు. ఒడిశాలో తయారైన చాక్లెట్లను హైదరాబాద్ పోలీసులు ఇటీవల స్వాధీనం చేసుకోవడం కలకలం రేపింది. కొందరు భవన నిర్మాణ కార్మికులు వీటిని ఎక్కువగా వినియోగిస్తుండటం తీవ్ర ఆందోళనకరం.



## మత్తే ప్రపంచం

ఒకరితో ఒకరు స్నేహం చేస్తూ గంజాయి వ్యసనాన్ని అంటురోగంగా చేసుకుంటూ మత్తే ప్రపంచంగా యువత గంజాయికి బానిస లౌతున్నారు. బానిసలుగా మారిన యువకుల శరీరాకృతి సైతం మారిపోయి మానసిక రోగులుగా విచిత్రంగా వ్యవహరి స్తున్నారు. తొలి దశలో గుర్తించలేని తల్లిదండ్రులు ఆలస్యంగా తెలుసుకుని తమ పిల్లలకు కౌన్సిలింగ్‌లు ఇప్పిస్తూ మామూలు స్థితికి తీసుకొచ్చేందుకు పడరాని పాట్లు పడుతున్నారు.

## తల్లిదండ్రులదే బాధ్యత

యువత పక్కదారి పడుతున్న నేపథ్యంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా లేకపోతే అనేక ప్రమాదాలు జరిగే పరిస్థితులు ఉన్నాయి. పిల్లల తల్లిదండ్రులు వారి ప్రవర్తనను గమనిస్తూ ఉండాలి. కాలేజీలకు వెళ్తున్నారా లేదా, ఎవరితో తిరుగు తున్నారు. ఏం చేస్తున్నారు అనే అంశాలపై దృష్టి సారించాలి. లేదంటే పిల్లల భవిష్యత్తు పాడైపోతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. పిల్లల ప్రవర్తనలో ఏ మాత్రం తేడా కనిపించినా తల్లిదండ్రులు అప్రమత్తం కావాలని సూచిస్తున్నారు.

## నిర్మానుష్య ప్రదేశాల్లో అమ్మకాలు

కొంతకాలంగా గంజాయి, డ్రగ్స్ అమ్మకాలపై నిఘా పెట్టినప్పటికిఈ స్మగ్లర్లు పోలీసుల కళ్లు గప్పి తమ వ్యక్తిగత వాహనాలపై రవాణా చేస్తూ తప్పించుకుంటున్నారు. డబ్బు సంపాదనే ధేయ్యంగా యువకులు ఈ దందాపై దృష్టిసారిస్తున్నారు. జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఉన్న కొండలు, అటవీ ప్రాంతాల్లోని నిర్మానుష్య ప్రదేశాలు, రహస్య ప్రాంతాలను ఎంచుకుని సాయంత్రం నుంచి రాత్రి వరకు అమ్మకాలు సాగిస్తున్నారు.



## గంజాయి.. దాని ప్రభావాలు

ఎట్లుంటదో చూడాలని ఒక్కసారి ట్రై చేస్తే.. పూర్తిగా తన కంట్రోల్‌లోకి తీసుకుంటది గంజాయి. దానికి అలవాటు పడితే జిందగీ నాశనం అయినట్టే.. సరదాగా మొదలుపెట్టినా అది వ్యసనమైపోతుంది. ఇక అది వ్యసనమైతే ...దానికి బానిసైనట్టే 'ఎప్పుడు కావాలంటే అప్పుడు మానేస్త.. ఇప్పుడు జస్ట్ టైం పాస్ కోసం తీసుకుంటున్న' లాంటి మాటలు మస్తు చెప్తారు గంజాయి వాడెటోళ్లు.. ఆ మాటలన్నీ నీటి మూటలే.. ఒక్కసారి అలవాటైతే ఒక్కసారి గంజాయిలో కొట్టుకుపోవాల్సిందే..

### మానసిక ఆరోగ్యంపై..

గంజాయితో ప్రతి ఒక్కరికి ఒకే ఫీలింగ్ రాదు.. కొందరిలో ఆత్రుత, భయాల్ని కూడా పెంచుతుంది. దానివల్ల క్లినికల్ డిప్రెషన్ పెరిగే ప్రమాదం ఉంది. అప్పటికే సైకలాజికల్ సమస్యలు ఉంటే అవి మరింత పెరుగుతాయి. ఎక్కువ క్వాంటిటీ తీసుకుంటే కొన్నిసార్లు మతిస్థిమితం లేకుండా చేస్తుంది అలాంటప్పుడు లోకానికి దూరంగా ఉన్నట్టు అనిపిస్తుంది. అక్కడ లేని విషయాలను వింటారు. చూస్తారు.

### ఇంద్రియాలు కంట్రోల్‌లో ఉండవు

గంజాయి కొన్నిసార్లు ఇంద్రియాల పనితీరును తగ్గిస్తుంది. అయితే.. ఈ సమస్య ఒక్కసారికే రాదు.. గంజాయి ఎన్నిసార్లు తీసుకున్నాడు? ఎంత క్వాంటిటీ తీసుకున్నాడు? ఇది తీసుకున్న వ్యక్తి కెపాసిటీ మీద ఆధారపడి ఉంటుంది. రంగులు ప్రకాశవంతంగా ఉంటుంది. శబ్దాలు బిగ్గరగా వినిపిస్తాయి. అంటే సెన్సెస్ బాగా పనిచేస్తాయి. స్కిల్స్ గుర్తుండవు.



### బ్రెయిన్ మీద..

గంజాయి తీసుకున్నప్పుడు బ్రెయిన్ బాగా పనిచేసినట్టు అనిపించినా తర్వాత నెమ్మదిస్తుంటుంది. నేర్చుకోవడం, విషయాలను గుర్తుంచుకోవడం కష్టమవుతుంది. మత్తు దిగినా దాదాపు 24 గంటల వరకు దాని ఎఫెక్ట్ ఉంటుంది. అంతేకాదు మెదడులోని కొన్ని బాగాల్లో చురుకుదనం తగ్గుతుంది. జ్ఞాపకశక్తి కోసం పనిచేసే కనెక్షన్లు తగ్గుతాయి. మరికొంతమందిలో ఐక్యూ కూడా తగ్గినట్లు స్టడీలు చెబుతున్నాయి.

### లంగ్స్..

పొగ బాగా తాగితే ఊపిరితిత్తులు పాడయ్యే అవకాశం ఉంది. గంజాయి ఎక్కువగా తాగితే సిగరెట్ తాగే వాళ్లకు వచ్చే బ్రీతింగ్ ప్రాబ్లమ్స్ కూడా వస్తాయి. లంగ్స్ పవర్ తగ్గుతుంది. ఈజీగా ఇన్ఫెక్షన్లు వస్తుంటాయి. టీహెచ్‌సీ వల్ల కొంతమందిలో ఇమ్యూనిటీ కూడా తగ్గుతుంది.

### ఆకలి బాధ..

గంజాయి రెగ్యులర్‌గా వాడేవాళ్లలో ఆకలి బాగా పెరుగుతుంది. ఈ సమస్యను 'ది మంచీస్' అని పిలుస్తారు. ఎయిడ్స్, క్యాన్సర్‌లాంటి వ్యాధులతో బాధపడుతున్నవాళ్లు తీసుకుంటే బరువు పెరుగుతారు.

### గుండెపోటు ప్రమాదం

గంజాయి హార్ట్ కెపాసిటీని తగ్గిస్తుంది. మామూలుగా నిమిషానికి 50 నుంచి 70 సార్లు గుండె కొట్టుకుంటుంది. కానీ గంజాయి తీసుకున్నప్పుడు దాదాపు మూడు గంటలపాటు నిమిషానికి 70 నుంచి 120 కంటే ఎక్కువసార్లు కొట్టుకుంటుంది. ఇలాంటి టైంలో కొన్నిసార్లు గుండెపోటు వచ్చే ప్రమాదం కూడా ఉంది.



## ఆయుర్వేదంలో...



ఆయుర్వేదంలో ప్రాచీనకాలం నుంచి ఇప్పటి వరకు గంజాయిని వాడుతున్నారు. అందుకోసం స్పెషల్ లైసెన్స్ తీసుకోవాల్సి ఉంటుంది. గంజాయిని కంపౌండ్ డ్రగ్‌గా మాత్రమే వాడుతున్నారు. నిద్రలేమి, బాడీపెయిన్స్ లాంటి సమస్యలు వచ్చినప్పుడు దీన్ని ఇస్తారు. ఇలాంటి మందులను 'మదకారి' అంటారు. ఈ మందులను ఆయుర్వేద డాక్టర్ ప్రిస్క్రైబ్ చేస్తేనే వాడాలి. పేషెంట్ పరిస్థితి వ్యాధి తీవ్రతను బట్టి ఎంత దోసేజ్ అనేది చెబుతారు. వీటితో పాటు బ్రెయిన్‌కి రిలాక్స్‌నిచ్చే మేధ్య రసాయనాలు కూడా ఉన్నాయి.

# 50ఏళ్లలో తొలిసారి స్పీకర్ పదవికి ఎన్నిక..

## - అభ్యర్థిని నిలబెట్టిన ఇండియా కూటమి -

18వ లోక్సభ స్పీకర్ ఎవరనే దానిపై ఉత్కంఠ కొనసాగుతూనే ఉంది. ఎప్పటిలాగే సభాపతి పదవిని ఏకగ్రీవం చేసేందుకు ఎన్డీయే ప్రభుత్వం ప్రయత్నించినా విపక్షాలతో ఏకాభిప్రాయం కుదరలేదు. డిప్యూటీ స్పీకర్ పదవి దక్కకపోవడంతో సభాపతి స్థానానికి ఇండియా కూటమి పోటీపడుతోంది. దాదాపు 50ఏళ్ల తర్వాత స్పీకర్ పదవికి ఎన్నిక జరగనుండటం మళ్లీ ఇప్పుడే కావడం గమనార్హం. ఈ స్థానం కోసం ఎన్డీయే తరపున ఓం బిర్లా నామినేషన్ వేయగా.. ఇండియా కూటమి నుంచి కాంగ్రెస్ ఎంపీ కె.సురేశ్ బరిలో నిలిచారు.

వాస్తవానికి సభాపతి పదవిని అధికార పక్షం, ఉప సభాపతి పదవిని విపక్షం చేపట్టడం ఆనవాయితీగా వస్తుండగా.. గత హయాంలో డిప్యూటీ స్పీకర్ లేకుండానే సభలు నడిచాయి. అయితే, ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలతో దిగువ సభలో తమ బలాన్ని పెంచుకున్న ప్రతిపక్షాలు ఈసారి ఉప సభాపతి పదవికి పట్టుబట్టాయి. స్పీకర్ పదవి అధికార పక్షం తీసుకుంటే.. డిప్యూటీ స్థానాన్ని తమకు ఇవ్వాలని డిమాండ్ చేశాయి. లేదంటే సభాపతి పదవికి తాము అభ్యర్థిని నిలబెడతామని హెచ్చరించాయి.

ఈ క్రమంలోనే కేంద్రమంత్రి రాజ్నాథ్ సింగ్ను భాజపా రంగంలోకి దించింది. ఈ ఉదయం నుంచి ఆయన మల్లికార్జున్ ఖర్గే, ఎంకే స్టాలిన్ సహా పలువురు ఇండియా కూటమి నేతలతో వరుస చర్చలు జరిపారు.



స్పీకర్ పదవి ఏకగ్రీవమయ్యే సంప్రదాయాన్ని కొనసాగిద్దామని, అందుకు సహకరించాలని కోరారు. ఇందుకు ప్రతిపక్షాలు అంగీకరించినప్పటికీ.. ఉప సభాపతి పదవి కావాలన్న డిమాండ్ మళ్లీ ముందుంచాయి. కానీ, దీనికి ఎన్డీయే సర్కారు సమ్మతించలేదు. దీంతో ప్రతిపక్షాలు పోటీకి దిగాయి. నామినేషన్ గడువు ముగియడానికి కేవలం కొన్ని నిమిషాల ముందు ఎన్డీయే, ఇండియా కూటమి అభ్యర్థులు తమ పత్రాలను సమర్పించారు. ఫలితంగా స్పీకర్ పదవికి ఎన్నిక అనివార్యమైంది. ఈ రోజు ఈ ఎన్నిక నిర్వహించనున్నారు.

### 1925 - 1946 మధ్య ఆరు సార్లు..

స్వాతంత్యానికి పూర్వం.. 1925 ఆగస్టు 24న అప్పటి 'సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీ'కి ఎన్నికలు నిర్వహించారు. తర్వాత అదే పార్లమెంటుగా మారింది. ఆ ఎన్నికల్లో టి.రంగాచారియార్పై స్వరాజ్య పార్టీ అభ్యర్థి విఠల్భాయ్ జె.పటేల్ స్పీకర్గా నెగ్గారు. కేవలం రెండు ఓట్ల (58-56) తేడాతో విజయం సాధించారు. 1925- 1946 మధ్య ఆరుసార్లు సభాపతి పదవికి ఎన్నికలు అవసరమయ్యాయి. చిట్టచివరిగా 1946లో ఎన్నికైన కాంగ్రెస్ నేత జి.వి. మౌలాంకర్.. ఆ తర్వాత తాత్కాలిక పార్లమెంటుకు కూడా స్పీకర్గా కొన్నాళ్లు కొనసాగారు.

### స్వతంత్ర భారత చరిత్రలో మూడోసారి..

1952లో తొలి సార్వత్రిక ఎన్నికల తర్వాత లోక్ సభ, రాజ్యసభలు ఏర్పాటయ్యాయి. అదే సంవత్సరం స్పీకర్ పదవికి ఎన్నిక జరిగింది. అందులో శంకర్ శాంతారామ్పై మౌలాంకర్ విజయం సాధించారు. ఆ ఎన్నికలో మౌలాంకర్కు 394 ఓట్లు రాగా.. శాంతారామ్కు 55 ఓట్లు దక్కాయి. ఇక, 1976లో (ఎమర్జెన్సీ సమయంలో) బలిరామ్ భగత్, జగన్నాథ్ రావు పోటీ పడగా.. 344 ఓట్లతో భగత్ విజయం సాధించారు. ఆ తర్వాత నుంచి లోక్ సభ స్పీకర్ ఎన్నిక ఏకాభిప్రాయంతోనే జరుగుతోంది. ఎం.ఎ. అయ్యంగార్, జి.ఎస్.ధిల్లాన్, బలరాం జాఖడ్, జి.ఎం.సి. బాలయోగి వరసగా రెండు విడతలు ఈ పదవికి ఎన్నికయ్యారు.

# చరిత్ర సృష్టించిన చాంగే-6

**జాబిల్లి ఆవలివైపు మట్టి శాంపిల్స్తో భూమికి తిరిగొచ్చిన చాంగే-6**

చైనా ప్రయోగించిన చాంగే-6 ప్రోబ్, జాబిల్లి పైనుంచి విజయవంతంగా భూమికి తిరిగి వచ్చింది. తొలిసారి చంద్రుని అవతలి వైపు నుంచి రాళ్ళ, మట్టి నమూనాలను సేకరించి ఉత్తర చైనాలోని ఇన్నర్ మంగోలియన్ ప్రాంతంలో ప్రోబ్ ల్యాండ్ అయింది. ఇందుకోసం నెల రోజుల ముందు నుంచే ల్యాండింగ్ ప్రాంతంలో వాతావరణశాఖ విస్తృత ఏర్పాట్లు చేసింది.



చాంగే-6 ప్రోబ్ తీసుకొచ్చిన నమూనాలు 20లక్షల 50 వేల ఏళ్ల క్రితానికి చెందిన అగ్నిపర్వతశిలలకు సంబంధించినవని శాస్త్రవేత్తలు తెలిపారు. చంద్రుని ఆవలివైపున అగ్నిపర్వత శిలలు, క్రేటర్లు ఉంటాయని ఇప్పటికే స్పష్టమైంది. చంద్రుని పుట్టుక, ఉల్కాపాతం వంటి ఎన్నో పరిశోధనలకు ఈ నమూనాలు కీలకం కానున్నాయి. జాబిల్లి ఉపరితలాల మధ్య భౌగోళిక వ్యత్యాసాల గురించిన ప్రశ్నలకు జవాబు చెప్పనున్నాయి. గతంలో అమెరికా, సోవియట్ మిషన్లు చంద్రుని దగ్గరి వైపు నుంచి నమూనాలను సేకరించాయి. అయితే చైనా తొలిసారి జాబిల్లిపై దూర ప్రాంతాల నుంచి మట్టిని సేకరించింది.

మే 3న చాంగే-6ను చైనా ప్రయోగించింది. 53 రోజులు ప్రయాణించి అది చంద్రుని చేరింది. కోర్లో ప్రాంతంలో డ్రిల్ చేసి ఉపరితలం నుంచి రాళ్లను సేకరించింది. గతంలోనూ చైనా చాంగే-5 ప్రోబ్ను పంపి చంద్రుని సమీప వైపు నుంచి చైనా నమూనాలను సేకరించింది.

### సంక్లిష్ట ప్రక్రియ!

చందమామకు సంబంధించి మనకు ఎప్పుడూ కనిపించే ఇవతలి భాగం నుంచి చైనా ఇప్పటికే నమూనాలను సేకరించి, భూమికి తీసుకొచ్చింది. కానీ అవతలి భాగం నుంచి ఈ నమూనాలను తీసుకురావడం చాలా సంక్లిష్ట ప్రక్రియ. ఆ ప్రాంతం గురించి శాస్త్రవేత్తలకు పెద్దగా అవగాహన లేదు. ఉపరితలం ఎగుడుదిగుడుగా ఉంటుంది. ఈ చాంగే-6 యాత్ర ద్వారా అక్కడి వాతావరణంతోపాటు శిలలు, ధూళిలోని పదార్థాల గురించి కొత్త విషయాలు వెలుగులోకి వస్తాయని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. చంద్రుడి రెండు ప్రాంతాలు పూర్తిగా భిన్నంగా ఉంటాయని రిమోట్ సెన్సింగ్ పరిశీలనల్లో వెల్లడైంది. ఇవతలి భాగం ఒకింత చదునుగా ఉంటుంది. కానీ అవతలి ప్రాంతం అంతరిక్ష శిలలు ఢీకొట్టడం వల్ల ఏర్పడిన బిలాలతో నిండిపోయి ఉంటుంది. చంద్రుడి ఉపరితల మందం కూడా రెండు భాగాల్లో భిన్న రీతుల్లో ఉన్నట్లు ఇప్పటికే వెల్లడైంది. అవతలి భాగం పైపొర ఒకింత మందంగా ఉందని పరిశీలనల్లో తేలింది. దీనికి కారణాలు అంతుచిక్కకుండా ఉన్నాయి.

# తెలుగులో ప్రమాణస్వీకారం చేసిన తమిళనాడు ఎంపీ



తమిళనాడు ఎంపీ కె. గోపీనాథ్ ఎంపీగా తెలుగులో ప్రమాణం చేసి అందరినీ ఆశ్చర్యపర్చారు. దేశంలో ప్రధానంగా ఎక్కువగా మాట్లాడే భాష హిందీ అయినప్పటికీ వివిధ రాష్ట్రాల్లో ఉన్న ప్రాంతీయ భాషల పట్ల స్థానికులకు ఎంతో ప్రేమ ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల్లో సొంత భాషంటే ఎక్కువ మక్కువ చూపుతారు. తమిళనాడు ప్రజలైతే తమ భాష కు ఇచ్చిన ప్రాధాన్యత మరేభాషకు ఇవ్వరు. అందుకే ఇంగ్లీష్, హిందీ నేర్చుకునేందుకు నిరాకరించారు కూడా. ఇలాంటి సందర్భాల్లో ఒక తమిళ ఎంపీ తెలుగులో ప్రమాణం చేశారు. ఎందుకు అలా చేశారో తెలుసుకుందాం..

తమిళనాడుకు చెందిన లోక్ సభ ఎంపీ కే. గోపీనాథ్ లోక్ సభలో తెలుగులో ప్రమాణం చేశారు. దీంతో సభికులంతా ఆశ్చర్యపోయారు. తమిళనాడులోని కృష్ణ గిరి లోక్ సభ స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున ఎంపీగా గెలిచిన కే. గోపీనాథ్.. మంగళవారం స్పీకర్ పోడియం వద్దకు వెళ్లి.. సభకు నమస్కారం. అంటూ తెలుగులో ప్రమాణాన్ని మొదలుపెట్టారు. ప్రమాణ స్వీకారం మొత్తం తెలుగులోని చేశారు. అయితే చివర్లో నంద్రి. వణక్కం, జై తమిళనాడు అంటూ తమిళంతో ముగించారు.

అయితే కే. గోపీనాథ్ తమిళంలో కాకుండా తెలుగులో ప్రమాణం చేయడానికి ఓ ప్రత్యే కమైన కారణం ఉంది.. ఎందుకంటే ఆయేన మాతృభాష తెలుగు కాబట్టి..ఆయన తమిళనాడులో స్థిరపడిన తెలుగువాడు కాబట్టి..

గోపీనాథ్ బ్యాక్ గ్రౌండ్ చూస్తే.. తమిళనాడులోని హొసూర్ నుంచి మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2001, 2006, 2011 వరుసగా గెలిచిన గోపీనాథ్, ఈ సారి కృష్ణ గిరి లోక్ సభ స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున ఎంపీగా గెలిచారు. తమిళనాడులోని కృష్ణగిరి, హొసూర్ ఏపీ సరిహద్దుల్లో ఉంటాయి. ఈ రెండు సెగ్మెంట్లో ఎక్కువ మంది తెలుగువారే ఉన్నారు.

### దుబాయ్లో లక్కీడ్రా..

## తెలుగువ్యక్తికి రూ.2.25కోట్లు క్యాష్ ప్రైజ్

ఉపాధి కోసం అరబ్ దేశం యూఏఈలోని దుబాయ్ వెళ్లిన ఓ తెలుగు వ్యక్తికి అదృష్టం వరించింది. నెల నెలా తాను చేసిన పొదుపుతో ఏకంగా రూ.2.25 కోట్లు గెలుచుకున్నారు. సేవింగ్స్ స్కీమ్ చందాదారులకు లక్కీ డ్రా నిర్వహించగా.. అందులో అతడు విజేతగా నిలిచారు.



ఆంధ్రప్రదేశ్కు చెందిన బోరుగడ్డ నాగేంద్రమ్ 2017లో యూఏఈ వెళ్లారు. దుబాయ్లో ఎలక్ట్రీషియన్గా 2017 పనిచేస్తున్న ఆయన 2019 నుంచి తాను సంపాదించిన దాంట్లో నుంచి ప్రతి నెలా 100 యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ దిర్హమ్స్ను నేషనల్ బాండ్స్లో పొదుపు చేశారు. ఈ సేవింగ్ స్కీమ్ కట్టేవారికి రివార్డు ప్రోగ్రామ్ కింద లక్కీ డ్రా తీస్తారు.

గ్రాండ్ ప్రైజ్ కేటగిరీలో తీసిన లాటరీలో నాగేంద్రమ్ విజేతగా నిలిచారు. నగదు బహుమతి కింద 1 మిలియన్ యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ దిర్హమ్స్ అందుకున్నారు. అంటే భారత కరెన్సీలో దాదాపు రూ.2.25 కోట్లకు పైమాటే ఈ ప్రైజ్మనీపై ఆంధ్రా వాసి అంతులేని ఆనందం వ్యక్తం చేశారు. తన పిల్లల ఉన్నత చదువుల కల నెరవేరుతుందని, వారి భవిష్యత్తు భద్రంగా ఉంటుందని సంతోషపడ్డారు.

# కెన్యాలో నిరసనకారులు విధ్వంసం

## పార్లమెంట్కు నిప్పు - పలువురు మృతి

పన్నుల పెంపునకు సంబంధించిన బిల్లుకు వ్యతిరేకంగా కెన్యాలో చేపట్టిన ఆందోళనలు హింసాత్మకంగా మారాయి. ఈ క్రమంలో పార్లమెంటును ముట్టడించిన వేలాదిమంది ఆందోళనకారులు రెచ్చిపోయారు. పార్లమెంటు ప్రాంగణంలో పలు భాగాలకు నిప్పంటించారు. ఆందోళనకారులను అదుపు చేసేందుకు పోలీసులు టియర్ గ్యాస్ ప్రయోగించడంతోపాటు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో పలువురు మృతి చెందినట్లు సమాచారం.

జీవన వ్యయం భారంతో సతమతమవుతోన్న కెన్యాలో.. పన్నులను పెంచేం దుకు అక్కడి ప్రభుత్వం ఇటీవల ఓ బిల్లును తీసుకువచ్చింది. ఆ ఆర్థిక బిల్లుకు తాజాగా పార్లమెంటు ఆమోదం తెలిపింది. అధ్యక్షుడు సంతకం చేసేందుకు దాన్ని పంపించడమే తరువాయి. ఈ బిల్లును వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా ఆందోళనలు మొదలయ్యాయి. ప్రభుత్వ చర్యలను నిరసిస్తూ అనేక నగరాల్లో నిరసనలకు పిలుపునివ్వగా.. పలుచోట్ల ఘర్షణలు చోటుచేసుకున్నాయి. అటు పార్లమెంటు ప్రాంగణంలోకి ప్రవేశించేందుకు వేలాదిమంది ఆందోళనకారులు ప్రయత్నించారు. బారికేడ్లను చొచ్చుకొని రావడంతో భద్రతా సిబ్బంది వారిని కట్టడి చేసేందుకు టియర్ గ్యాస్ ప్రయోగంతో పాటు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో పలువురికి గాయాలవడంతోపాటు కొందరు మృతి చెందినట్లు అంతర్జాతీయ మీడియా సంస్థలు వెల్లడిస్తున్నాయి.